అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
బుధవారం 15 ఫిబ్రవరి 2023







లోన్ కావాల్సిన వారు దరఖాస్తులు చేసుకోవాలి

- చెల్పూర్ సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి

నవతెలంగాణ-గణపురం

చెల్పూర్ గ్రామ రైతులకు రబీ పంటలకు లోన్ కావలసినవారు దరఖాస్తులు చేసుకోవాలని సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. చెల్పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం-చెల్పూర్ లో వ్యవసాయ పట్టా దారు పాస్ బుక్ కలిగిన రైతులు రబీ పంటకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్‌తో దగ్గు రక్షిత్‌రావుకు చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధం అయింది. బాధితుడు రక్షిత్ రావు కథనం ప్రకారం... తన ఇంట్లో చిన్న కార్యక్రమం ఉండడం వల్ల అది ముగించుకొని తన తాత శ్రీనివాసరావు ఇంట్లో నిద్రిస్తుండగా ఒక్కసారిగా తన ఇంట్లో మంటలు చెలరేగాయి. అప్పటికే అక్కడికి వెళ్లి చూడగా ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. బీరువాలో పట్టు చీరలు. నగదు, కొంత బంగారం, ఇంట్లో ఉన్న వస్తువులు మొత్తం కాలిపోయినట్లు బాధితుడు తెలిపారు. ఘటనాస్థలాన్ని ఆర్ఐ రహమత్ పాషా పరిశీలించారు.

'హాత్ సే హాత్ జోడో'కు చేతులు కలపందెవ్వరూ ?

- పాదయాత్రలో మిస్సింగ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

'హాత్ సే హాత్ జోడో' పాదయాత్రలో చేయి కలపందెవ్వరు ? అన్న చర్చ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ రేవంత్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో తొలిదశలో మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో పాదయాత్ర పూర్తి చేశారు. ములుగు నియోజకవర్గంలో పాదయాత్ర ముగియగానే నర్సంపేట నియోజకవర్గంలో పాదయాత్ర కొనసాగించాల్సి ఉండగా నియోజకవర్గాన్ని మినహాయించి మహబూబాబాద్ నియోజకవర్గంలో పాదయాత్ర కొనసాగించారు. దీంతో పార్టీలో నర్సంపేటలో పాదయాత్ర చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. తొలి దశలోనే నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తన నియోజకవర్గంలో రేవంత్ పాదయాత్రను రానీయకుండా తానే పాదయాత్రను నిర్వహించడం గమనార్హం. దీంతో రేవంత్‌రెడ్డికి, 'దొంతి'కి మధ్య తీవ్ర విభేదాలున్నాయన్న చర్చ పార్టీ వర్గాల్లో సాగుతోంది. ఈ ప్రభావం మలిదశలో భాగంగా ఈనెల 15వ తేదీ నుండి వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో జరుగనున్న పాదయాత్రపై కూడా పడుతుందా ? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

టీపీసీసీ అధ్యక్షులు, ఎంపి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన 'హాత్ సే హాత్ జోడో' పాదయాత్రకు కాంగ్రెస్ నేతలే సహకరించడం లేదన్న చర్చ సర్వత్రా జరుగుతోంది. తొలిదశలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహబూబాబాద్ పార్లమెంటు



నియోజకవర్గంలో ములుగు నియోజకవర్గం నుండి పాదయాత్రను అట్టహాసంగా ప్రారంభించారు. రెండో నియోజకవర్గమైన నర్సంపేటలో ప్రవేశించాల్సి ఉండగా, ములుగు నియోజకవర్గంలో పాదయాత్ర పూర్తి చేసుకొని మహబూబాబాద్ నియోజకవర్గంలో మళ్లీ ప్రారంభించడం గమనార్హం.

సొంతగా 'దొంతి' పాదయాత్ర

రేవంత్‌రెడ్డి పాదయాత్రను అడ్డుకున్న నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి దొంతి మాధవరెడ్డి స్వయంగా తానే తన నియోజకవర్గంలో పాదయాత్రను నిర్వహిస్తుండడం గమనార్హం. దీంతో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి, దొంతి మాధవరెడ్డిల మధ్య విభేదాలుండడం వల్లే రేవంత్ పాదయాత్రను నియోజకవర్గంలో కొనసాగకుండా 'దొంతి' అడ్డుకున్నారన్న ప్రచారం జరుగుతుంది. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో రేవంత్ తన పాదయాత్రను పూర్తి చేసుకోవడంతో ఇక నర్సంపేట నియోజకవర్గంలో ఆయన పాదయాత్ర లేనట్టేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

పెండింగ్ డీసీసీల జాప్యమే ...

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్, జనగామ, భూపాలపల్లి జిల్లాలకు డీసీసీ అధ్యక్షుల నియామకం జరుగలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో హన్మకొండ, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను ప్రకటించినా, మరో మూడు జిల్లాలకు డిసిసి అధ్యక్షులను నియమించలేదు. ఈ విషయంలో ఏకాభిప్రాయం లేకపోవడంతోనే ఆ మూడు జిల్లాల డీసీసీ అధ్యక్షుల నియామకం నిలిచిపోయింది. ఈ పెండింగ్ వ్యవహారమే పాదయాత్రకు ఆయా నియోజకవర్గాల్లో ప్రతికూలంగా మారిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వరంగల్ డీసీసీ అధ్యక్ష పదవిని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి దొంతి మాధవరెడ్డి, వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి 'కొండా' దంపతులు తమ అనుచరులకే ఇప్పించుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. 'దొంతి', 'కొండా'ల మధ్య రాజకీయంగా తీవ్ర విభేధాలున్నాయి. వరంగల్ డీసీసీ పీఠాన్ని తమ అనుచరుడికే ఇప్పించుకోవడానికి ఈ ఇద్దరు నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తుండడంతో ఇప్పటికీ ఆ జిల్లా పెండింగ్‌లోనే వుంది. ఈ కారణం వల్లే 'దొంతి' తన నియోజకవర్గంలో రేవంత్ పాదయాత్ర రాకుండా వ్యూహాత్మకంగా అడ్డుకున్నారని పార్టీలో ప్రచారం జరుగుతోంది. జనగామ జిల్లా డీసీసీ పీఠంపై కూడా పీఠముడి బిగుసుకుంది. తొలుత మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికే జిల్లా అధ్యక్ష పదవి ఖాయమైందన్న ప్రచారం జరిగినా, దీనిపై పిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య మెలిక పెట్టడంతో నిలిచిపోయిందన్న ప్రచారం జరుగుతుంది. 'కొమ్మూరి', ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి సన్నిహితుడిగా ముద్ర పడడం వల్ల కూడా ఇందులో జాప్యం జరుగుతోంది. జనగామ నియోజకవర్గం వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం కింద లేదు. ఈ నియోజకవర్గం భువనగిరి నియోజకవర్గం పరిధిలో వుంది. ఇదిలావుంటే భూపాలపల్లి జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి విషయంలోనూ తీవ్ర జాప్యం జరుగుతుంది. ఇక్కడ మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే డి. శ్రీధర్‌బాబు తన అనుచరుడికి ఇప్పించుకోవాలని భావిస్తున్నారు. దీంతో ఈ మూడు జిల్లాల డిసిసిల ఎంపికపై పీఠముడి పడినట్టయ్యింది. ఈ మూడు జిల్లాల్లో పలు నియోజకవర్గాల్లో రేవంత్ పాదయాత్రకు సహకారం లభించడం లేదన్న ప్రచారం పార్టీ వర్గాల్లో ఉంది. ఇప్పటికైనా ఈ మూడు డీసీసీలపై నిర్ణయం తీసుకుంటారా ? లేదా ? అనే విషయంలో పార్టీ నేతల్లో చర్చసాగుతుంది.



'మానస'కు గోల్డ్ మెడల్..

- పలువురి అభినందనలు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన పెద్ది మానస మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఎంఈడి) లో అత్యధిక మార్కులు సాధించినందుకు హోం మంత్రి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. వరంగల్ లాల్ బహదూర్ కళాశాలలో ఎంఈడి చేస్తున్న మానస అత్యధిక మార్కులు సాధించడంతో హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్లో జరిగిన కార్యక్రమంలో హోం మంత్రి మహమ్మద్ అలీ, హైదరాబాద్ పోలీస్ సి వి ఆనంద్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా మానసను స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, లాల్ బహదూర్ కళాశాల అధ్యాపక బందం, కుటుంబ సభ్యులు అభినందించారు.

వరంగల్‌కు నేడు మంత్రులు రాక

- బస్తీ దవాఖానాలకు ప్రారంభోత్సవాలు..

నవతెలంగాణ - మట్టేవాడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బస్తీ దావకానాలను ప్రారంభించడానికి నేడు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నగరానికి నేడు విచ్చేయనున్నారు. పేదలకు మెరుగైన సర్కారు వైద్యం అందించడమే లక్ష్యంగా కేసీఆర్,బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బస్తీ దావఖానాల నిర్మాణానికి పూనుకున్నది. అందులో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోనీ గిరిప్రసాద్ నగర్,క్రిస్టియన్ కాలనీ లలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న బస్తి దవాఖానలను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరిశ్ రావు,పంచాయితీ రాజ్ గ్రామీణాభివద్ధి శాఖ మంత్రులు ఎర్రబెల్లి దయాకరరావు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించనున్నరు. మంత్రులు బస్తీ దావకానను ప్రారంభించనున్న నేపధ్యంలో ఏర్పాట్లను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, జిల్లా కలెక్టర్ గోపి,గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి లు ఆది, సోమవారాలలో పరిశీలించారు.

పారదర్శకంగా దేహదారుఢ్య పరీక్షలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పూర్తి పారదర్శకంగా దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ పేర్కొన్నారు. ఈనెల 16వ తేదీ నుండి 23వ తేదీ వరకు హన్మకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం మైదానంలో నిర్వహించే రెండో విడత స్టయిఫండరీ ట్రైనీ కానిస్టేబుళ్లు, సబ్ ఇన్స్పెక్టర్ల దేహదారుఢ్య పరీక్షల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. 8 రోజులపాటు నిర్వహించే ఈ పరీక్షల్లో మొత్తం 8,703 అభ్యర్ధులు హాజరవుతుండగా, ఇందులో 6,281 మంది పురుషులు, 2,422 మంది మహిళా అభ్యర్ధులున్నారని వివరించారు. మహిళా అభ్యర్ధులకు ఈనెల 16, 17 తేదీలలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఎవరైనా తప్పుడు మార్గంలో ఉద్యోగం ఇప్పిస్తామని గానీ, ఉద్యోగం వచ్చే విధంగా సహాయం చేస్తామనే దళారీల మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. ఎవరైనా వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడినట్లుగాని లేదా మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడుతున్నట్లు సమాచారం అందితే వరంగల్ సీపీ 871285100కు సమాచారం అందించాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్ధులు రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి జారీ చేసిన అనుమతి, సమాచార పత్రం వెంట తీసుకురావాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థి స్వీయ సంతకంతో కూడిన పార్టు-2 దరఖాస్తు ఫారం, ప్రింట్ కలిగిన మాజీ సైనిక ధృవీకరణ పత్రం (పిపిటి, డిస్చార్జ్ బుక్), నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఇంకా సర్వీసు నుండి డిస్చార్జ్ కాని వారికి), 12.06.2018 ప్రకారం ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 24, ట్రైబల్ వెల్ఫేర్ (ఎల్‌టిఆర్-1) జారీ చేసిన ఏజెన్సీ ఏరియా సర్టిఫికేట్‌ను అభ్యర్ధులు వెంట తీసుకురావాల్సి ఉంటుందన్నారు. పురుష అభ్యర్ధులకు 1,600 మీటర్ల పరుగు, మహిళలు 800 మీటర్ల పరుగు పందెం నిర్వహిస్తారన, అర్హత సాధిస్తేనే ఎత్తు కొలతలు, లాంగ్ జంప్ పరీక్షలకు అర్హత సాధిస్తారని వివరించారు. అభ్యర్ధులు నిర్దేశించి తేదీల్లో ఉదయం 5 గంటలలోపు శారీరక, దేహదారుఢ్య పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్ధులు సమయానికి రాకుంటే అభ్యర్ధిత్వం రద్దవుతుందన్నారు. అభ్యర్ధులు ధరింపచేసిన రిస్ట్ బ్యాండును తొలగించడం గాని, డ్యామేజీ చేయడం చేస్తే అనర్హులుగా ప్రకటిస్తారన్నారు. అభ్యర్ధులు పరీక్ష నిర్వహణ కేంద్రంలోకి ప్రవేశించిన అనంతరం అన్ని రకాల పరీక్షలు ముగిసిన తరువాతనే మైదానం నుండి బయటకు వెళ్లేందుకు అనుమతినిస్తారన్నారు. అభ్యర్ధులు మైదానం వద్ద సామాన్లు భద్రపరుచుకొనేందుకు ఎలాంటి క్లాక్ రూములు అందుబాటులో ఉండవన్నారు. అభ్యర్ధులు తమ వెంట దుస్తులు, ఆహార పానియాలు వంటివి అత్యవసరమైనవి మినహాయించి ఎటువంటి విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలు నిషేధిత వస్తువులు ఎలక్ట్రానిక్ పరికరాలు, మైదానంలోకి అనుమతించబడవని అన్నారు. బయోమెట్రిక్ పద్ధతిలో అభ్యర్ధుల పరిశీలన ఉంటుందని, అభ్యర్ధులు చేతి వేళ్లకు గోరింటాకు, ఇతర రంగు వేసుకొని రావద్దన్నారు. అభ్యర్ధులు ప్రతి ఈవెంట్ వద్ద, ధృవపత్రాల పరిశీలన కేంద్రాల వద్ద ఓర్పుతో క్యూ పద్ధతిని పాటించాల్సి ఉంటుందన్నారు. పరీక్ష నిర్వహణలో ప్రతి అభ్యర్థి అధికారుల సూచనలను పాటిస్తూ పరీక్షలో పాల్గొని విజయం సాధించాలని సీపీ సూచించారు.



గోపాల నవీన్‌రాజ్‌ను శిక్షించాలి : అంజనీ దేవి

నవతెలంగాణ- హన్మకొండ చౌరస్తా

తనపై అత్యాచారం చేసిన బీఆర్ఎస్ లీడర్ గోపాల నవీన్‌రాజ్‌ను చట్ట ప్రకారం శిక్షించాలని, తనకు ప్రాణాపాయం ఉందని అతని నుండి తనను రక్షించాలని అత్యాచారానికి గురైన ఎస్ అంజనేయ దేవి వేడుకున్నారు. మంగళవారం వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వరంగల్ కు చెందిన బీఆర్ఎస్ లీడర్ గోపాల నవీన్ రాజ్ తనపై అత్యాచారం జరిపి 19 నెలలు కావస్తుందని, అతనిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదయిందని అన్నారు. కానీ, కేసుపై చట్ట ప్రకారం కోర్టులో చూసుకోకుండా అతని మనుషులతో కేసు వాపస్ తీసుకోవాలంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు కూడా అతనిపై చర్యలు తీసుకోకపోవడంతో తనను వెంబడించి చంపుతానని బెదిరిస్తున్నాడని అన్నారు. తనకు న్యాయం చేయమని వరంగల్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ని కూడా కలిశానని, అతను కూడా పట్టించుకోవడం లేదని అన్నారు. అధికార బలంతో అధికార పార్టీ అండదండలతో కేసు విత్ డ్రా చేసుకోమని మానసికంగా శారీరకంగా వేధిస్తున్నాడని ఆరోపించారు. అతని నుండి రక్షించి జీవన భృతి ఇప్పించాలని వేడుకున్నారు.

కుల మతాంతర వివాహాలతోనే సమ సమాజ స్థాపన

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి

కుల మతాంతర వివాహాలతోనే సమ సమాజ స్థాపన ఏర్పడుతుందని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ అన్నారు మంగళవారం ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి కులాంతర మతాంతర వివాహాలు చేసుకున్న జంటలను సన్మానించారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ అధ్యక్షత జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి దేవేందర్ పాల్గొని మాట్లాడారు. సమాజంలో కులమతాలను, అడ్డంకులను ఎదురైనా ఎదిరించి ప్రేమ వివాహం చేసుకొని జీవించి సమాజానికి ఆదర్శంగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. ఇకపై కూడా పిల్లాపాపలతో ఒకరినొకరు గౌరవించుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఎలాంటి కలహాలు లేకుండా సమాజంలోని కుల వివక్ష, మత విభేదాలకు వ్యతిరేకంగా పోరాడి సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. సమాజంలోని విభిన్న కులాలను. మతాలను ఎదిరించి కులాంతర మతాంతర వివాహం చేసుకున్న వారందరూ ధైర్యవంతులని అన్నారు. వారి స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగాలని, ఇందుకు కేవీపీఎస్ ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ



సమావేశంలో పాల్గొన్న వివిధ ప్రజా సంఘాల నాయకులు కులాంతర వివాహాలు సమాజంలోని సామాజిక అసమానతలను రూపుమాపడానికి సమసమాజ స్థాపనకు ఒక మార్గదర్శి లాంటివని అన్నారు. అనంతరం శాలువాలు, కేవీపీఎస్ డైరీలతో కులమతాంతర వివాహాల జంటలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ రాజేందర్, రాజన్న , రమేష్ , రాజశేఖర్, సుజాత ,మౌనిక, ప్రజా సంఘాల నాయకులు దామెర కిరణ్, రామస్వామి, శ్రీకాంత్, కుల మతాంతర వివాహ జంటలు పాల్గొన్నాయి.



నీటి సరఫరా సమస్యలపై నివేదిక అందజేయాలి

- వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ- వరంగల్

పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు నీటి సరఫరా లో ఎదురయ్యే సాంకేతికపరమైన సమస్యలను గుర్తించి అధ్యయన నివేదిక సమర్పించాలని నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం గ్రేటర్ పరిధి కాకతీయ యూనివర్సిటీ ఫిల్టర్ బెడ్ లో హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై బోర్డ్ విశ్రాంత ఆపరేషన్ డైరెక్టర్ రవి కుమార్, బల్దియా, పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులతో కలసి నీటి సరఫరా లో ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నీటి సరఫరాలో సమస్యలను గుర్తించి పూర్తి నివే దిక సమర్పించేదుకు నిపుణులైన రవికుమార్, నిపుణుల బృందం కొన్ని రోజుల పాటు నగరంలో ఉంటారని అన్నారు. వారి సహకారంతో 66 డివిజన్లలో నీటి సరఫరా సమ స్యలైన వాల్వ్‌లు, లికేజీలు, పైపులైన్లు, తక్కువ ప్రెషర్ గల ప్రాంతాలు, తగినంత నీటి సరఫరా జరగని ప్రాంతాలను గుర్తించి, సాంకేతిక పరమైన సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై బోర్డ్ రిటైర్డ్ డైరెక్టర్ తో కలిసి పబ్లిక్ హెల్త్ బల్దియా ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో దేశాయిపేట ఫిల్టర్ బెడ్ పరిధి నీటి సరఫ రాలో సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. ఈ సమావేశంలో హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్‌బి రిటైర్డ్ ఆపరేషన్ డైరెక్టర్ రవికుమార్, బల్దియా ఎస్ఈ ప్రవీణ్ కుమార్, పబ్లిక్ హెల్త్ బల్దియా ఈఈ లు బిఎల్ శ్రీనివాస్‌రావు, రాజ్‌కుమార్, సంజయ్‌కుమార్, డిఈలు నరేందర్ సంతోష్ బాబు రవికుమార్, సారంగం,రవీందర్, రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ రహిత తెలంగాణ రాష్ట్రమే లక్ష్యం

- ఉచిత కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-రేగొండ

అంధత్వ రహిత రాష్ట్ర లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా బాధితులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మనిషికి అన్ని అవయవాల్లో ప్రధానమైనది నేత్రమే అన్నారు. అలాంటి కంటిని నిర్లక్ష్యం చేస్తున్నామని, ప్రతి ఒక్కరు కంటి వెలుగును సద్వినియోగం చేసుకొని చికిత్స చేయించుకోవాలని సూచించారు. కంటి వెలుగులో పరీక్ష చేసి అందుబాటులో ఉన్న అద్దాలను అక్కడే పంపిణీ చేస్తారని, అవసరమైన వారికి శస్త్ర చికిత్స కోసం వరంగల్‌లోని కొన్ని ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరికి కంటి వైద్యంతో పాటు, అందరికీ ఉచిత వైద్యం అందేలా ముఖ్యమంత్రి కేసీఆర్, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గతంలో మొదటి విడత అనేక మందిరికి కంటి వెలుగు కార్యక్రమం ద్వారా వైద్యం



అందించినట్లు గుర్తు చేశారు. రేగొండ ప్రాథమిక వైద్య కేంద్రాన్ని రాష్ట్రంలోనే ఉన్నత వైద్య కేంద్రంగా తీర్చి దిద్దిన వైద్యులకు సిబ్బందికి అభినందనలు తెలిపారు. గ్రామాల్లో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి ప్రజలం దరికీ అందుబాటులో వైద్యులు ఉండే విధంగా తీర్చి దిద్దుతున్నామని అన్నారు. రేగొండ మండలంలో 12 మంది పల్లె వైద్యులను నియమించినట్లు గుర్తు చేశారు. సబ్ సెంటర్‌ల నిర్మాణానికి నిధులు కేటాయి స్తున్నామని, ప్రతి సబ్ సెంటర్‌లో ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది ఉంటారని అన్నారు. మండల కేంద్రంలోని పిహెచ్‌సీని 24 గంటల వైద్యశాలగా ఏర్పాటు చేశా మని వైద్యులు అందుబాటులో ఉంటారని సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. వరంగల్‌ను మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. భూపాలపల్లిలో ఇప్పటికే అన్ని వైద్య సేవలు అందు తున్నాయని, రానున్న రోజుల్లో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసి ప్రతి చికిత్సకు వైద్యం అందించే విధం గా ఏర్పాటు చేస్తామన్నారు. మే 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. గర్భిణీలకు ప్రత్యేక న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నారని తెలిపారు. కరోనా కాలంలో ముందుండి సేవలందించన వైద్యులు, వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించి రోగుల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్ కి రాణి సిబ్బందిని అడిగి తెలుసుకుని ఎందుకు రాలేదని ఆరా తీసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏడునూతుల నిశిధర్ రెడ్డి, ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, జెడ్పిటిసి సాయిని విజయ , ఎంపిటిసి మైస సుమలత బిక్షపతి, డీఎంహెచ్‌ఓ శ్రీరామ్, కంటి వెలుగు ప్రత్యేక అధికారిని డాక్టర్ శ్రీదేవి, వైద్యాధికారులు హిమాబిందు, విష్ణువర్ధన్, పీఏసీఎస్ చైర్మన్ విజ్ఞన్‌రావు, జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ హింగే మహేందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, తాసిల్దార్ షరీపుద్దీన్, ఎంపీ డీవో సురేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేందర్, టౌన్ ప్రెసిడెంట్ బిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి శంకరయ్య, నాయకులు ఉమేష్ గౌడ్, కేసిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఐలి శ్రీధర్ గౌడ్, సి హెచ్ ఓ లింగారెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు సుధా, రాము, ఏఎన్ఎం యధా లక్ష్మి ల్యాబ్ టెక్నీషియన్ శంకర్, కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పిల్లల భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌ను గెలిపించండి : మాజీ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-కాశిబుగ్గ

సీఎం కేసీఆర్ మాయమాటలు నమ్మకుండా రాబోయే ఎన్నికల్లో పిల్లల భవిష్యత్తు కోసమైనా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మాజీ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. వరంగల్ తూర్పు నియోజక వర్గంలో కొండ సురేఖ చేపడుతున్న హాత్ సే హాత్ జూడో యాత్ర మంగళవారం 19వ డివిజన్ కాశిబుగ్గ జంక్షన్ నుండి ప్రారంభించారు. భారీ జన సందోహం మధ్య ప్రజలను కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జరిగే లాభాలనుప్రజలకు తెలియజేస్తూ ముందుకు సాగారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నీళ్ల, నిధులు, నియామకాలు పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రాష్ట్రాన్ని మొత్తం దోపిడీ చేసి ఇప్పుడు బీఆర్ఎస్ పేరుతో దేశంపై పడ్డారని మండిపడ్డారు. ప్రతి గడపకు టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతి పాలనను తెలియజేసి రాబోయే కాలంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.ఐదు వందలకే వంట గ్యాస్ ఇస్తామన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పే అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఇప్పటివరకు ఉద్యోగాల ఊసే లేదని చదువుకున్న యువత కూలి పనులకు వెళ్లలేక, ఉద్యోగం లేక మానసిక క్షోభకు గురవుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు భూకబ్జాలు, అక్రమ వసూలు తప్ప నియోజకవర్గానికి చేసిన అభివద్ధి ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ హయాంలో రేషన్ షాపులో తొమ్మిది రకాల వస్తువులు ఇచ్చేవారని కానీ ఇప్పుడు రెండు రూపాయల కిలో బియ్యం తప్ప ఏమి రావడం లేదన్నారు. ఆజం జాహి మిల్లు కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పేదల పార్టీ అని అధికారంలోకి వస్తే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తూర్పు నుండి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్గొండ రమేష్, కూరతోట సదానందం, మడిపల్లి కష్ణ, మీసాల ప్రకాష్, దాసరి రాజేష్, ఏసు, బత్తుల వినోద్, గిరిగిరి పుష్ప, శ్రీలత, వసీం, శివ, బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు బాలల ఎదుగుదలకు అవరోధాలు

- బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు శోభారాణి

నవతెలంగాణ - ములుగు

బాల్య వివాహాలు బాలల ఎదుగుదలకు అవరోధాలని, అక్రమ దత్తత చిన్నారుల హక్కు లను అరిస్తుందని బాలల హక్కుల కమిషన్ సభ్య రాలు శోభారాణి తెలిపారు. జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ ప్రాంగణంలోని ఆడిటోరియంలో మంగళవారం బాల్య వివాహాల నిషేధం 2006, అక్రమ దత్తత నిషేధ చట్టాలపై అంగన్వాడీ టీచర్లు, ఇతర లైన్ డిపార్ట్‌మెంట్స్ క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా సమయంలో అంగన్వాడీ టీచర్లు ధైర్యం ప్రదర్శించి సైనికులా గర్భిణీలు, పిల్లలకు, బాలింతలకు సేవలు అందించారని అభినందిం చారు. బాల్య వివాహానికి గురైన బాలికలు శారీర కంగా, మానసికంగా, ఆరోగ్యపరంగా, సామా జిక ఎదుగుదలలో ఆటంకాలు ఏర్పడుతున్నాయ ని అన్నారు. ఇప్పటికీ మారుమూల గ్రామాల్లో బాల్యవివాహాలు జరుగుతుండటం బాధాకరం అని అన్నారు. అక్రమ దత్తత కేసులు కూడా పెరుగుతుండటం ఆలోచించాల్సిన విషయం అన్నారు. చట్టబద్ధం కాని అక్రమ దత్తతను తీసుకోవడం మూలంగా ఆ దత్తత ఇవ్వబడిన పిల్లలు చట్టపరంగా వారికి రావాల్సిన హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. గ్రామ స్థాయి లో సమస్యల పరిష్కారానికి గ్రామ బాలల పరి రక్షణ కమిటీలను



మరింత అవగాహన పర్చాలని అన్నారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి ఈపి ప్రేమలత మాట్లాడుతూ జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కార్యక్రమాల గురించి వివ రించారు. బాలల సంక్షేమ సమితి చైర్మన్ వసుధ మాట్లాడుతూ జిల్లాలో పిల్లలని రెస్క్యూ చేసిన తరువాత వారిని సురక్షిత ప్రాంతంలో ఉంచ దానికి పిల్లల హోమ్‌లు లేవని, దీంతో వారికి ఆశ్రయం కల్పించడానికి ఇబ్బంది కలుగుతుందని విన్నవించారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్ ఆధ్వర్యంలో అక్రమ దత్తత- ప్రభావం, చట్టబద్ధమైన దత్తత - ప్రయోజనాలు, దత్తత నిబంధనలు - 2022 గురించి అవగాహన కల్పించారు. ప్రొటెక్షన్ ఆఫీ సర్ హరికృష్ణ బాల్యవివాహాల నిషేధ చట్టం - 2006 పై అవగాహన కల్పించారు. సిడబ్ల్యూసి సభ్యులు మధు, ఏటూరునాగారం, తాడ్వాయి సిడిపిఓలు హేమలత, మల్లీశ్వరి, ఐసిపిఎస్ లీగల్ ఆఫీసర్ సంజీవ, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ విక్రమ్, సఖి ఇంచార్జీ కల్పన, ఐసిపిఎస్ చైల్డ్ లైన్, సఖి, బాల సదనం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



బొమ్మాపూర్‌లో ఫైలేరియా వ్యాధి నివారణ సర్వే...

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి బొమ్మాపూర్ గ్రామంలో డీఎంహెచ్ఓ శ్రీరామ్, ప్రోగ్రాం అధికారిని డాక్టర్ ఉమాదేవి ఆదేశాలతో వైద్య ఆరోగ్య సిబ్బంది ఈనెల 13,14,15 తేదీల్లో మూడు రోజుల పాటు ఫైలే రియా వ్యాధి నివారణ సర్వే కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. సర్పంచ్ ఓ డేటి పద్మ రవీందర్ రెడ్డి పాల్గొని సర్వే ప్రారభించారు. ఇంటంటి సర్వే లో వైద్య సిబ్బంది రాత్రి వేలల్లో ఇంటింటికి తిరుగుతూ సర్వే నిర్వహిస్తారని, రక్త నమూనాలు సేకరిస్తారని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సుస్మిత, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఏ స్వామి తెలిపారు. హెల్త్ అసిస్టెంట్స్ అడప రాజరమణయ్య, సత్యనారాయణ, ఏఎన్ఎంలు సుశీల, తిరుపతమ్మ, ఆశ వర్కర్స్ స్వప్న, శైలజ, రాధిక, యశోద, గ్రామ పంచాయతీ సిబ్బంది లలిత, రాజమ్మ, బాపు తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రేపు(గురువారం) ఉదయం 11 గంటలకు ఎంపీపీ రాణి బాయ్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ఎం శంకర్ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సభ్యులు సకాలంలో హాజరు కావాలని, ముఖ్యంగా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

బాధిత కుటుంబాలకు జెడ్పీ చైర్మెన్ పుట్ట పరామర్శ

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం వీరాపూర్ గ్రామంలో వెనుగంటి తిరుపతిరెడ్డి మంగళవారం మరణించాడు. ఒడిపిలవంచ గ్రామంలో ఇసునం పోచమ్మ ఇటీవల మరణించింది. బాధిత కుటుంబాలతోపాటు అనారోగ్యంతో బాధపడుతున్న వావిల్ల గీతను జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్ పరామర్శించారు. గుమ్మలపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన సోన పెల్లి రమక్క కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట జిల్లా నాయకులు జక్కు రాకేష్, మండల అధ్యక్షులు తోట జనార్దన్, యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, భూపెల్లి రాజు, శ్రీలక్ష్మి తదితరులు ఉన్నారు.



పంచాయతీ నిధులు స్వాహా చేస్తున్న అధికార పార్టీ నాయకులు : ఆదివాసీ సేన

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని అధికార పార్టీ నాయకులు గ్రామపంచాయతీ, పీసా గ్రామ సభల తీర్మాణాలు లేకుండా అభివద్ధి నిధులు స్వాహా చేస్తున్నారని ఆదివాసీ సేన మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 25 గ్రామపంచాయతీలలో జరిగే అభివృద్ధి పనులు గ్రామపంచాయతీ, పీసా గ్రామసభల తీర్మానం లేకుండానే మండలంలోని గిరిజనేతర కాంట్రాక్టర్లు, అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై విడిసిలు తీసుకొని సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు, భవన నిర్మాణాల పనులను తూతూ మంత్రంగా చేస్తూ ప్రజాధనం కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంలో నిలదీసే ఆయా గ్రామాల ఆదివాసీ యువకులను, ప్రజా సంఘాల నాయకులను బెదిరిస్తున్నారని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు సైతం పంచాయతీ కార్యదర్శి, మండల ప్రత్యేక అధికారి సంతకాలు లేకుండా వీడిసీలు తీసుకుంటున్నారని, ఇవ్వని పంచాయతీ కార్యదర్శులపై అధికార పార్టీ నాయకులు ఒత్తిడి చేసి భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ, పంచాయతీరాజ్ మంత్రి, కమిషనర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కల్తి రామకష్ణ, ఉపాధ్యక్షులు కారం కృష్ణ, కారం పాపయ్యలు పాల్గొన్నారు.



శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ చేయుత

నవతెలంగాణ -తాడ్వాయి

మండలం పరిధి కాటాపూర్ గ్రామం, ఊరటం గ్రామపంచాయతీ పరిధి జంపంగవాయి(కొత్తూరు) గ్రామాల్లో నిరుపేద వృద్ధ కుటుంబానికి, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి, రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుటుంబానికి మంగళవారం శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ 25 కేజీల బియ్యం, కొంత నగదు, నిత్యావసర సరుకులు అందించి చేయూతనందించారు. కాటాపూర్ గ్రామంలో సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ చేతుల మీదుగా షేక్ మౌలానా-మహబూబ్ బీ, అనారోగ్యంతో బాధపడుతున్న పుల్లూరి నర్సమ్మకు బియ్యం నగదు నిత్యవసర సరుకులు అందించారు. ఉరటం గ్రామ పంచాయతీ జంపంగవాయి (కొత్తూరు) గ్రామానికి చెందిన విలేకరి గజ్జల రాజశేఖర్‌కు నగదు, నిత్యావసర సరుకులు, బియ్యంతోపాటు సహాయ సహకారాలు అందించారు. కాటాపూర్ సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా నిరుపేదలు, అభాగ్యులకు, తదితరులకు సేవలందిస్తున్న మంగపేట మండల 'శ్రీరామకష్ణ సేవ ట్రస్ట్' సేవలు అభినందినీయమని అన్నారు. శ్రీరామ కష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిషా నాగ రమేష్ మాట్లాడుతూ పేదవారికి శ్రీరామకష్ణ సేవలు నిరంతరం ఉంటాయని అన్నారు. ఏ ఆపద వచ్చినా శ్రీరామకష్ణ సేవా ట్రస్ట్ కు సమాచారం అందిస్తే సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటాపూర్ సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ, శ్రీరామ కష్ణ సేవ ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, ఆదినారాయణ, ఇందారపు రమేష్, మునిగల మహేష్, బోడ ప్రవీణ్, చిట్యాల రాజశేఖర్, తమ్మల సమ్మయ్య గౌడ్, యూత్ నాయకులు పుల్లూరి నాగార్జున్, లంజపల్లి వెంకటేష్, రాజు, సత్యం, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణి మృతి ఘటనలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం

కలెక్టర్‌కు లేఖ రాసిన సీపీఐ(ఎం)

నవతెలంగాణ-గోవిందరావుపేట



గర్భిణీ మృతి ఘటనలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం ఉందని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్‌కు ఆయన లేఖ రాశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత ఆదివారం ములుగు జిల్లా సామాజిక ఆసుపత్రికి 8 నెలల గర్భిణి నాగావత్ స్వాతి ఊపిరితిత్తుల సమస్యతో వైద్యం కోసం రాగా ఎమర్జెన్సీ ఎక్విప్మెంట్‌తో వైద్యం చేయకుండా మరి కొంతమంది సిబ్బంది వ్యవహార శైలితో హన్మకొండ ప్రసూతి హాస్పిటల్‌కు తరలించారన్నారు. మార్గమధ్యలోనే గర్భిణి మృతి చెం దిందన్నారు. సకాలంలో సరైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యం వహించారన అన్నారు. ఈ ఘటనపై విచారణ చేసి భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



తొలివిడత కళ్ళద్దాలు పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్

గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ శ్రీపతిబాపు అధ్యక్షతన కంటివెలుగు తొలివిడుత కళ్ళద్దాల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. 2023 జనవరి 18న రెండవ విడుత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమైందని, జనవరి 19న మహాదేవపూర్ లో కంటివెలుగు శిబిరం ప్రారంభించామని సర్పంచ్ తెలిపారు. మండల ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి మాట్లాడుతూ.. 156మందికి పరీక్షలు చేసి 27 మందికి కళ్ళద్దాలు అందజేశామన్నారు. మహాదేవపూర్ గ్రామ పంచాయతీలో 18 సంవత్సరాలు నిండిన 6702 మందికి కంటి పరీక్షలు చేయాల్సి ఉందని, ఇప్పటివరకు 2419 మందికి కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. ఇందులో 769 మందికి 5రకాల రీడింగ్ గ్లాస్‌లు అందజేసినట్టు తెలిపారు. మహాదేవపూర్ గ్రామ పంచాయతీలో మొత్తం 34 రోజులు క్యాంపు నిర్వహించాల్సి ఉండగా, 17రోజులు పూర్తి చేసుకున్నామన్నారు. ఇంకా17 రోజులు మిగిలున్నాయని, 4వేల మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించాల్సి ఉందన్నారు. ఈ శిబిరానికి డాక్టర్ రాజును ఆరోగ్య అధికారిగా నియమించామన్నారు. ఆశా కార్యకర్తలే ఇంటింటికి వచ్చి అద్దాలు అందజేయనున్నారని అన్నారు. ఎంపీపీ బి రాణిబాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ, గ్రామ కార్యదర్శి రజినీకాంత్‌రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు త్వరతగతిన పరిష్కరించాలి

- ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ- ములుగు

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కారించాలని ములుగు ఎస్పీ గౌస్ ఆలం జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు. నెలవారి నేర సమీక్షా సమావేశంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పి కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ములుగు సబ్ డివిజన్ పరిధిలో నమోదైన కేసుల ప్రస్తుత స్థితి గతులతో పాటు, నిందితుల అరెస్ట్, కేసుల దర్యాప్తు, రికవరీ, కోర్టులో పెండింగ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. సబ్ డివిజన్ పరిధిలో భూ ఆక్రమణకు ఎవరైనా పాల్పడితే అరెస్ట్ చేయాలన్నారు. భూ దందాకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



ఇటీవల రోడ్డు ప్రమాదాల మరణాలు ఎక్కువగా జరుగుతున్నాయని, జిల్లా పరిధి హైవేలపై ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి సంబంధిత నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని, 60 రోజులో ప్రతి కేసును పరిష్కరించే దిశగా శ్రమించాలని ఆదేశించారు. పెండింగ్ మిస్సింగ్ కేసులు పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. నేరాలను కట్టడి చేయడంతో పాటు నేరస్తులను గుర్తించడంలో కీలకంగా నిలుస్తున్న సిసి కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఓఎస్డి అశోక్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌స్పెక్టర్ సార్ల రాజు, ములుగు సీఐ మేకల రంజిత్ కుమార్, పస్రా సీఐ శంకర్, ములుగు ఎస్ఐ ఓంకార్ యాదవ్, తాడ్వాయి ఎస్ఐ వెంకటేశ్వర్లు, వెంకటాపూర్ ఎస్ఐ తాజుద్దీన్, పస్రా ఎస్ఐ కర్నాకర్ రావు, డీసీఆర్బీ ఎస్ఐ కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆహార పదార్థాలను అధికారుల పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో గిరిజన సహకార గోదాం వద్ద మంగళవారం గిరిజన వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్‌కు అందించే ఆహార పదార్థాలను జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల డీడీ పోచం జీసిసి డీఎం ప్రతాప్ రెడ్డి, జీసీసీ మేనేజర్ బాణోత్ హరిలాల్ ఆధ్వర్యంలో గిరిజన సహకార సంఘ గోదాంలో 60 రకాల ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్ వై లలితాదేవి రాజేందర్, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శారదా, శివలక్ష్మి, దివ్యశ్రీ, అమల, వనిత, సమ్మయ్య శివరాజాం, నాగేంద్ర హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు శైలజ, ఆసియా జాబీన్ జీసీసీ సిబ్బంది పాల్గొన్నారు.



కోట కాలువకు మరమ్మతులు చేయాలి

- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహన అధికారి యానాల అనంతరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

లక్నవరం చెరువు ప్రధాన కాలువల్లో ఒకటైన కోట కాలువకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ అధికారి యానాల అనంతరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలం లోని లక్నవరం చెరువు కోట కాలువను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ.. కోటకాల్వకు అనేక గండ్లు పడి దాదాపు 9ఏండ్లు కావస్తోందన్నారు. నేటికీ ఎ ఒక్క అధికారి కూడా పట్టించు కోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రంగాపూర్ కాల్వ నుండి గాంధీనగర్ గ్రామం, మొద్దులగూడెం గ్రామాల మధ్య కోట కాల్వకు గండ్లు పడి నీరు వృథాగా పోతోందన్నారు. గత వానాకాలం నీరందక పంటలు ఎండిపోయినట్టు చెప్పారు. వచ్చే రోజులలో నీరందే పరిస్తితి లేదన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవట్లేదని వాపోయారు. కోట కాలువను మరమ్మతు చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేదంటే ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం, నీటి పారుదలశాఖ కార్యాలయం ను 1000 మంది రైతులతో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో రైతులు మిర్యాల యాదగిరి రెడ్డి, సామ వెంకట్‌రెడ్డి, సామ శ్రీనివాసరెడ్డి సప్పిడి యాదిరెడ్డి, యాస వెంకటరెడ్డి, ఎస్ రవీంద్ర చారి, శంకర్, వాసంపెల్లి వెంకట్‌రెడ్డి, సాబాది నర్సిరెడ్డి, బొమ్మగాని రాజు, తదితరులు పాల్గొన్నారు.



సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలి

- సేవాలాల్ సేన ఉత్సవ కమిటీ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి

నేడు జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్ లో అధికారికంగా జరిగే సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ నాయకులు కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ జె సురేందర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి లావణ్య, జిల్లా జాయింట్ కలెక్టర్ కే స్వర్ణలత డీఎస్పీ ఏ రాములును కలిసి ఉత్సవాలకు ఆహ్వానించినట్టు తెలిపారు ఈ ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజేష్ నాయక్, సేవలల్ సేన స్టూడెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గూగుల్ సంతోష్ నాయక్, సేవలో సేన జిల్లా అధ్యక్షులు బానోత్ రాజు నాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అజ్మీర శ్రీనివాస్ నాయక్, జిల్లా లైవ్ జిల్లా అధ్యక్షులు అజ్మీర తిరుపతినాయక్, పీజీ హెచ్ఎం జమ్మూ నాయక్, బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజునాయక్, సింగరేణి గిరిజన సంఘం అధ్యక్షుడు శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



శానిటరీ నాప్కిన్ యూనిట్‌ను ఐటీడీపీఓ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- ములుగు

నిత్య జాయింట్ లేబిలిటీ గ్రూప్ జంగాలపల్లి గ్రామంలో ఎంఎస్ఎం ఈ స్కీం ద్వారా నిర్వహిస్తున్న శానిటరీ నాప్కిన్ యూనిట్‌ను మంగళవారం ఏటూర్ నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రూప్ సభ్యులను నాప్కిన్ తయారీ విధానం గురించి, రా మెటీరియల్ గురించి, రోజుకు ఎన్ని తయారు చేస్తున్నారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జీసీసీ ద్వారా సరఫరా చేసిన నాప్కిన్ వివరాలు, రావాల్సిన బిల్లుల గురించి తెలుసుకున్నారు. యూనిట్ ధర బ్యాంకు లోను సభ్యుల వాటాధనం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజువారి తయారీ కన్నా ఎక్కువ తయారు చేయాలని గ్రూపు సభ్యులకు సూచించారు.





క్రీడాకారులకు వాలీబాల్ నెట్ అందజేత

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కొత్త మల్లూరు రేగులగూడెం గొత్తికోయ క్రీడాకారులకు వాలీబాల్ నెట్ ఏటూరు నాగారం సీఐ రాజు చేతులమీదుగా అందజేసినట్లు ఎస్సై తాహిర్ బాబా తెలిపారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐ రాజు పాల్గొని మాట్లాడారు. గొత్తికోయ గిరిజనులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకుని దేహదారుఢ్యం మెరుగుపర్చుకోవాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక సేవ కార్యక్రమాలకు దగ్గరగా జీవించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మంగపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సీఆర్పీఎఫ్ అమరజీవులకు 'సన్‌రైజ్' ఘన నవాళి

నవతెలంగాణ- ములుగు

ఫిబ్రవరి 14 , 2019న జరిగిన పుల్వామా దాడిలో 40మంది సీఆర్పిఎఫ్ జవాన్లు మరణించిన విషయం విధితమే. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో సన్ రైజ్ హైస్కూల్‌లో అమర జవానులకు ఘన నివాళి అర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు పాల్గొని మాట్లాడుతూ దేశ రక్షణ కోసం అహర్నిశలు కష్టపడి మనల్ని జవానులు కాపాడుతున్నారన్నారు. అనంతరం ములుగు జాతీయ రహదారిపై కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని నాచారం గ్రామానికి చెందిన సామల లత అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చొరవతో మంజూరైన రూ.2,50,000 ఎల్ఓసీని మంగళవారం లబ్ధిదారునికి పంపిణీ చేశారు.

టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పోలోజు సత్యనారాయణ

నవతెలంగాణ-మల్లార్‌రావు

తెలంగాణ ఉద్యకారుల ఫోరం(టీయూఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యకారులు పోలోజు సత్యనారాయణకు రాష్ట్ర అధ్యక్షులు చీమల శ్రీనివాస్ సోమవారం నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని, ఉద్యకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఉద్యమకారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తన నియామకానికి కృషి చేసిన టీయూఎఫ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డికి, ఉద్యకారులకు కృతజ్ఞతలు తెలిపారు.

వెండి తొడుగు బహూకరణ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయం శ్రీ శుభానంద దేవి ఆలయ ముఖద్వారానికి వెండి తొడుగు ను దాతలు సుధాకర్ రావు - వీణా దంపతులు మంగళవారం బహూకరంచారు. సుమారు 53 కిలోల వెండి ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు.

దళిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి : ఏడీఎస్ఎస్

నవతెలంగాణ-మంగపేట

ఏజెన్సీలోని దళిత ఉపాధ్యాయులకు ఆడిక్వసితో సంబంధం లేకుండా పదోన్నతులలో రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలని ఏజెన్సీ దళిత సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పరికి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ జీవో 3 అమలులో ఉన్నప్పటికీ ఏజెన్సీలోని దళిత ఉపాధ్యాయులకు ప్రమోషన్ల అవకాశం రాక నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు జీఓ-3ను రద్దు చేయడంతో అందరికి అవకాశాలు లభిస్తాయని ఆశపడినప్పటికీ ఏజెన్సీ దళిత ఉపాధ్యాయులను ఆడిక్వసి పేరుతో ప్రమోషన్లకు దూరం చేయడం సరి కాదన్నారు. ఏజన్సీ ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీల నాయకులు కొందరు కేవలం ఆదివాసులకు జరుగుతున్న సమస్యల గురించి మాత్రమే మాట్లాడుతున్నారని, ఏజెన్సీలో గిరిజనులతో పాటు జీవిస్తున్న దళిత, బడుగు బలహీన, మైనార్టీ వర్గాల ప్రజల జీవనం గురించి ఆలోచించకపోవడం దారుణమన్నారు. మెజార్టీ ప్రజల జీవనాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంతంలోని దళిత, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల ఓట్లు కావాలనుకునే రాజకీయ పార్టీల నాయకులు తమ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించకుంటే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

స.హ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి : వెంకటేశ్వర్లుగౌడ్

నవతెలంగాణ-చిట్యాల

సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి 18 సంవత్సరాలు అవుతున్న ఇప్పటికీ సమాచార హక్కు చట్టంపై సంబంధిత అధికారులకు సరైన అవగాహన లేకపోవడం వలన సమాచార హక్కు చట్టం దరఖాస్తులను తిప్పి పంపడం సకాలంలో సమాచారం ఇవ్వకపోవడం లాంటివి జరుగుతున్నాయని, అన్నారు ఇకనుండి ప్రతి నెల జరిగే మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సమాచార హక్కు చట్టం అమలు తీరుపై చర్చ జరగాలని, అదేవిధంగా జిల్లా స్థాయిలో జరిగే సమావేశాల్లో కూడా రివ్యూ నిర్వహించాలని ,ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేసి సమాచార అధికారుల పేర్లు రాయాలని చర్లపల్లి వెంకటేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు.



రోబో సాండ్ యూనిట్‌ను విద్యార్థుల సందర్శన

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హైస్కూల్ విద్యార్థులు మంగళవారం రోబో సాండ్ యూనిట్‌లను సందర్శించారు. పారిశ్రామిక పర్యటనలో భాగంగా శ్రీ అఖిల్ పరిశ్రమ పనితీరు గురించి పిల్లలకు వివరించారు. విద్యార్థులు. టెక్నీషియన్లు, ఇంజినీర్ల నుండి ప్రేరణ పొందారు. ఈ పర్యటనలో ఉపాధ్యాయులు స్వామి, రాజేష్, రాజ్‌కుమార్, ఎజాజ్, ప్రిన్సిపాల్ స్రవంతి, కరస్పాండెంట్ భానుచందర్, డైరెక్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా 'రేణుక ఎల్లమ్మ' వార్షికోత్సవం

నవతెలంగాణ-రేగొండ

రేణుక ఎల్లమ్మ తల్లి 16వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం గౌడ కులస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఏటా రేగొండ మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో గౌడ కులస్తులు ఎల్లమ్మ బోనాలను ఘనంగా నిర్వహించుకుంటారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ మోడెమ్ ఉమేష్‌గౌడ్, గౌడ కుల సంఘం పెద్ద మనుషులు మడగాని శంకర్‌గౌడ్, పొడేటి సుదర్శన్‌గౌడ్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ తడక మల్లేష్, ఆలయ సభ్యులు గుండెబోయిన రాజు, వెంకన్న, తిరుపతిగౌడ్, శ్రీను పాల్గొన్నారు.



డ్రోన్ కెమెరాలతో మొక్కల పరశీలన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కల వివరాలు మొక్కల పెరుగుదల, ప్రస్తుతం ఉన్నతీరును మంగళవారం డ్రోన్ కెమెరా ద్వారా రికార్డు చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్లాంటేషన్ మేనేజర్ మల్లేష్ మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఈ ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం శంకర్, ఎంపీఓ ప్రసాద్, ఈజీఎస్ ఏపీవో రమేష్, సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత, టెక్నికల్ అసిస్టెంట్ ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్, తదితరులు పాల్గొన్నారు



రుద్రారంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం గ్రామంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రధాన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్యసింగిల్ విండో డైరెక్టర్ సంగ్గెం రమేష్, భోగే మల్లయ్య, సదానందం, చంద్ర మోహన్, సురేస్ పాల్గొన్నారు.



మండలస్థాయి టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-మహదేవపూర్

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలురు)లో మంగళవారం నిర్వహించారు. విజేతలకు ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని సూచించారు. సెల్‌ఫోన్లు ఉపయోగించకూడదని అన్నారు. పుస్తకాలతో కుస్తీ పడితేనే జీవితంలో స్థిరపడతారని అన్నారు. లయన్స్ క్లబ్ మహాదేవపూర్ సెక్రెటరీ ఎష్బి ఎస్టీ కన్వీనర్ మడక మధు మాట్లాడుతూ... విద్యార్థులు నూతన ఆలోచనలతో నూతన ఒరవడులు సృష్టిస్తూ భవిష్యత్ తరాలకు బాసటగా నిలవాలని సూచంచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల అశోక్ బి ప్రభాకర్ రెడ్డి, వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు దిలీప్ రాజేందర్, బి తిరుపతి రెడ్డి, దేవేందర్ రెడ్డి, రవీందర్‌నాయక్, బానోతు రాజు నాయక, తదితరులు పాల్గొన్నారు.



తెరుచుకొని సర్కారు బడి

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చింత నెక్కొండ శివారు బట్టు తండా ప్రైమరీ స్కూల్ మంగళవారం మూసిఉంది. పాఠశాలలో ఆరేళ్ల మన్వితను పాముకాటు వేయడంతో ఆమె మృతి చెందింది. దీంతో సోమవారం మన్విత తల్లిదండ్రులు పాఠశాలకు తాళంవేసి నిరసన చేశారు. సంబంధిత టీచర్ చేసేదేమిలేక పోలీసులకు సమాచారం అందించి వెళ్లిపోయాడు. దీంతో మంగళవారం పాఠశాలను తెరవకుండా తాళం వేసి ఉంచారు. దీంతో విద్యార్థులు చేసేది ఏమీ లేక వెనుతిరిగి వెళ్లారు. విద్యాశాఖ అధికారులు, టీచర్ల ప్రవర్తన పట్ల తండావాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





డాటా ఎంట్రీపోస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణా మైనారిటీల గురుకుల పాఠశాల/జూనియర్ కళాశాల హన్మకొండ బాలురు-1 లో ఖాళీగా ఉన్న డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టను అవుట్ సోర్సింగ్ పద్ధతి ద్వారా భర్తీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లామైనార్టీ సంక్షేమ అధికారి మేన శ్రీను తెలిపారు. పాఠశాల/కళాశాలలో ఒక పోస్ట్ ఉందని అర్హత ఏదేని డిగ్రీ, పీజీడీసీఎ పూర్తి చేసి 18-34 ఏళ్లలోపు వారు ఇంగ్లీష్ లో ప్రావీణ్యం కలిగి ఉండి, డేటా ఎంట్రీ ఆపరేటర్గా కనీసం 3 ఏళ్ల అనుభవం అర్హత పత్రం కలిగి ఉండాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు బయోడేటాతో పాటు విద్యార్హతల నకలు కాపీలు ఈనెల 16న సాయంత్రం 4 గంటల లోపు జిల్లా మైనారిటీల సంక్షేమ కార్యాలయం, హనుమకొండలో సమర్పించవలెను. ఇతర వివరాలకు 8074994073 సంప్రదించాలని తెలిపారు.

రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ర్యాలీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోమంగళవారం ఉదయం ములుగు రోడ్డు నుండి హనుమకొండ చౌరస్తా మీదుగా అశోక జంక్షన్ వరకు రాపిడ్యాక్షన్ఫోర్స్ ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా హనుమకొండ ఇన్చార్జి ఏసిపి జీ.కృష్ణ, సీఐ శ్రీనివాస్జీ, ఎస్హెచ్ఓ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసిపి రాపిడ్యాక్షన్ఫోర్స్ విధివిధానాలు, వారి ప్రాముఖ్యత, ఎన్నికలు, లాఅండ్ఆర్డర్ విషయంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ లోకల్ పోలీసులతో కలిసినియంత్రించే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరూ కలిసి పుల్వామా దాడినిలో అమరులైన సైనికులకు మౌనం పాటించి నివాళులర్పించారు.

టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-మట్టెవాడ

టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యోగులందరూ జిల్లాను రాష్ట్రంలో అగ్రభాగంలో నిలిపేందుకు కృషిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో చేరేవిధంగా పనిచేయాలని ఆయన కోరారు. టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లాఅధ్యక్షులు గజ్జలరామ్కిషన్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులకు టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం సహ అధ్యక్షులు హేమనాయక్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, మురళీధర్రెడ్డి, గద్దెల రాజు సహాయ కార్యదర్శులు తోటచందర్రావు, దుర్గారావు, రామకష్ణ ఇంద్రసేనరెడ్డి, ఎంజీఎం యూనిట్ అధ్యక్షులు రవికుమార్, కార్యదర్శి రవీందర్, నర్సంపేట కార్యదర్శి సత్యనారాయణ, సంగం అధ్యక్షులు కిరణ్కుమార్, కార్యదర్శి సతీష్, నెక్కొండ యూనిట్ కార్యదర్శి ఎండిఅజార్, వర్ధన్నపేట కార్యదర్శి రవికుమార్, రఫీ, కాంటాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సుంకేష్ రాజేష్ కార్యదర్శి గజ్జల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్సుదర్గా ఉత్సవాల్లో ఎమ్మెల్యే నరేందర్

నవతెలంగాణ-మట్టెవాడ



ఈనెల 13న ప్రారంభమైన ఉర్సు కరీమాబాద్లోని హజ్రత్ మాషుకి రబ్బాని ఉర్సు దర్గా ఉత్సవాలకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ హాజరయ్యారు. దర్గా పీఠాధిపతులు నవీద్బాబా, ఉబేద్ బాబాతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ ప్రతీయేటా ఈ ఉత్సవాలకు తాను హాజరవుతున్నానని ఆ అల్లా ఆశీర్వాదం ప్రజలందరికీ ఉంటుందన్నారు. ముస్లిం పెద్దలు ఉత్సవాల గురించి మమ్మల్ని సంప్రదించగానే మేము ప్రభుత్వం దష్టికి తీసుకొనిపోయి అన్నిఏర్పాట్లు చేశామని ఈ సంవత్సరమే కాదు ప్రతి ఏడాది మరింత గొప్పగా ఉత్సవాలు నిర్వహించే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఉర్సు దర్గా అభివృద్ధికి తాను ప్రత్యేక చొరవ తీసుకుంటానన్నారు. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యేతో పాటు స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి, పురన్, తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎం.ఎ.జబ్బర్, చాంద్పాషా, కార్పొరేటర్లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

టీ ఫైబర్ నిర్వాహకుల నిర్లక్ష్యం ...

ప్రమాదకరంగా మ్యాన్హోల్

నవతెలంగాణ-హసన్పర్తి



మండల పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న టీఫైబర్ కేబుల్ పనులు ప్రమాదకరంగా మారాయి. టీఫైబర్ నిర్వాహకుల నిర్లక్ష్య పనులవల్ల ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది. మండల పరిధిలో ఆయాగ్రామాల్లో టీ ఫైబర్పనులకు కోసం నిర్మిస్తున్న మ్యాన్హెూల్స్ ప్రజలకు ప్రాణసంకటంగా మారాయని సంబంధిత అధికారులు నిర్లక్ష్యగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్పర్తి పాత మార్కెట్ శ్రీరాజరాజేశ్వరస్వామిదేవస్థానం ఆవరణలో టీఫైబర్ కేబుల్ కోసం నిర్మించి మ్యాన్హోల్పై మూత నాసిరకంగా ఉండడంతో మ్యాన్హోల్ నోరు తెర్చుకొని ప్రమాదకరంగా మారింది. రానున్న శివరాత్రికి భక్తుల తాకిడి పెరిగి రాత్రి వేళలో ఈ మ్యాన్హోల్ వల్ల ప్రమాదానికి గురై ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి ఉందని సంబంధిత అధికారులు స్పందించి మ్యాన్హోల్ పనులను పూర్తిచేసి ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

కంటి వెలుగుతో జీవితాల్లో వెలుగు

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బృహత్తరమైన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగామండలంలోని చౌటుపర్తిలో కంటి వెలుగు కార్యక్రమం వారం రోజులపాటు నిర్వహించడం జరిగింది. గ్రామంలో మొత్తం 870 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 263 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. చౌటుపర్తి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయ్యిందని సర్పంచ్ గూడెం కృష్ణమూర్తి తెలిపారు.ఈనెల 15 నుండి 21 వరకు ముస్తాలపల్లిలో కంటివెలుగు కార్యక్రమం ఉంటుందని ప్రజలు సద్విని చేసుకోవాలని డాక్టర్ శశికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆప్తాలమిస్ట్ బాలకృష్ణ, డిఇఒఎస్ వంశీకృష్ణ, రవీందర్, ఏఎన్ఎంలు రేణుక, భాగ్యలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ శ్రీను,ఆశకార్యకర్తలు నిర్మల,రజిత,వనిత,రజిత, లక్ష్మీ, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్లో చేరిన మాజీ ఎంపీటీసీ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గంగిరేణి గూడెం మాజీ ఎంపిటిసి జరుపుల రెడ్యా నాయక్, నాయకులు అజ్మీరజగన్ మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జిల్లా జెడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బిఆర్ఎస్లో చేరుతున్నట్లు తెలిపారు.

ప్రశాంతంగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కేసిరెడ్డి సమ్మిరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా జెడ్పిచైర్మన్ డాక్టర్ మారిపల్లి సుధీర్ కుమార్ పాల్గొని మాట్లాడారు. సమావేశంలో వివిధశాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. మండల అభివృద్ధి కార్యక్రమాలను, చేపట్టవలసిన పనులను తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చాడ సరిత, వైస్ ఎంపీపీ ఆంగోతు సంపత్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు కాయిత మాధవరెడ్డి, ఎంపీడీవో జవహర్రెడ్డి, తహశీల్దార్ సమ్మయ్య, కో-ఆప్షన్ సభ్యులు జానీ, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి



రూ.1.05 కోట్లతో అంతర్గత రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తూ అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నాడని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని మైలారం, జోగంపల్లి, కొప్పుల, వసంతపూర్, సూర్యనాయక్ తండా, గంగిరేణిగూడెం గ్రామాల్లో రూ.85లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణ పనులకు మంగళవారం జెడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పాల్గొని శంకుస్థాపనలు చేశారు. సూర్యనాయక్తండా గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20లక్షలతో చేపట్టనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధితోపాటు, అనేక సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. అతి తక్కువ సమయంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివద్ధి వైపు పరుగులు పెట్టించిన గొప్పనాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు.

అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో మంజూరైన 16మంది లబ్దిదారులకు మంజూరైన చెక్కులను అందజేశారు. కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేదలకు వరమన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

మైలారం గ్రామానికి చెందిన బీసీ సెల్ కార్యదర్శి మోతే కరుణా సమ్మయ్య కుమార్తె భవాని హరీష్ దంపతులను, కర్రు లింగమ్మ ఆగయ్య దంపతుల కుమారుడు మహేష్ సంధ్య దంపతులను ఆశీర్వదించారు. జోగంపల్లికి చెందిన ఇజ్జగిరి గోపాల్, వసంతపూర్ ఇటికాల రాజేశ్వర్లు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట ఎంపీపీ మెరుపు తిరుపతిరెడ్డి, వైస్ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

అకారణంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

నవతెలంగాణ-హనుమకొండ

జిల్లా కోర్టులో పనిచేస్తున్న పదకొండు మంది శానిటేషన్ కార్మికులను అక్రమంగాతొలగించిన కాంట్రాక్టర్ను వెంటనే శిక్షించాలని దళితులను తొలగించిన ఆ కాంట్రాక్టర్ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రజక వత్తిదారుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల కుమారస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ ఏకశిలా పార్కువద్ద రిలే నిరాహారదీక్షలు చేస్తున్న శిబిరాన్ని సందర్శించి 8వ రోజు పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ 2014 సంవత్సరం నుండి పనిచేస్తున్న కార్మికులకు 2020-21 సంవత్సరంలో పిఎఫ్, ఈఎస్ఐ కట్టకుండా కాంట్రాక్టర్ మోసం చేశాడని పీఎఫ్ డబ్బులు అడిగినందుకు పాతవారైన 11 మంది కార్మికులను అక్రమంగా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఐదు వేల రూపాయలకే పనిచేస్తున్న కార్మికులను పీఎఫ్ డబ్బులు అడిగినందుకు మీరు పని చేయడం లేదని తొలగించి కొత్తవారిని పనిలో పెట్టుకొని కక్ష సాధింపు ధోరణి అవలంబిస్తు న్నారని అన్నారు. శానిటేషన్ వర్కర్లుగా కూడా దళితులు పనికిరాకుండా కనీస అవసరాలు తీర్చుకోవడానికైనా పని దొరకని విధంగా కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికుల బకాయిలను చెల్లించి. వారిని పనిలోకి తీసుకోవాలని లేనిచో రజక వృత్తిదారుల సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిప్పారపు సురేందర్, మేకల రజిత, స్వరూప, వినోద, పద్మ, సుకన్య, పుష్పలత దీక్షలో పాల్గొనగా సీఐటీయూ జిల్లా నాయకులు వ్యాస బాబా, పొట్టలపెల్లి రాజు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.



కుల, మతాంతర వివాహాలతోనే సమ సమాజ స్థాపన

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కుల, మతాంతర వివాహాలు చేసుకున్న జంటలను కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున హనుమకొండ రాంనగర్ లో ఆత్మీయ సమ్మేళనం సభనిర్వహించి వారిని సన్మానించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షత జరిగిన ఈ సభలో కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ సమాజంలోని కుల, మతాలను ఎదిరించి ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎదిరించి ప్రేమ వివాహం చేసుకొని జీవించడం మీరందరూ ఈ సమాజానికి ఆదర్శంగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. ఇకపై కూడా పిల్లాపాపలతో ఒకరినొకరు గౌరవించుకుంటూ ఆర్థికంగా, అభివృద్ధిని సాధించి ఎలాంటి కలహాలు లేకుండా సమాజంలోని కుల వివక్షతకు మత విభేదాలకు వ్యతిరేకంగా పోరాడి సమ సమాజ స్థాపనకు మీవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గడ్డం కష్ణ మాట్లాడుతూ స మాజంలోని విభిన్నకులాలను, మతాలను ఎదిరించి కులాంతర మతాంతర వివాహం చేసుకున్న మీరందరూ ధైర్యవంతులని, సమ సమాజ స్థాపనకు మీరు ఆదర్శవంతులని సమాజంలోని అన్ని వివక్షలకు వ్యతిరేకంగా మీ స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగాలని అందుకు కేవీపీఎస్ ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ ప్రజా సంఘాల నాయకులు కులాంతర వివాహాలు సమాజంలోని సామాజిక అసమానతలను రూపుమాపడానికి సమసమాజ స్థాపనకు ఒక మార్గదర్శి లాంటివని అన్నారు.



అనంతరం శాలువాలు, కెవిపిఎస్ డైరీలతో కుల మతాంతర వివాహాల జంటలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, కావ్యశ్రీ, మామిడి రమేష్, బొట్ల కుమార్, దామెర రాజు, ముక్కెర రమేష్, ఎనగందుల బాబురావు, బొట్ల సారంగం, ప్రజాసంఘాల జిల్లా నాయకులు చుక్కయ్య, బొట్ల చక్రపాణి, కంచర్ల కుమారస్వామి, బండి పర్వతాలు, నోముల కిషోర్, చిర్లసోమ నరసయ్య, ఆలకుంట యాకయ్య, శోభ, మమత 20 కుల మతాంతర వివాహ జంటలు పాల్గొన్నాయి

ఆరె సంక్షేమ సంఘాన్ని తప్పుదోవ పట్టిస్తున్న కిషన్రావు



నవతెలంగాణ-హనుమకొండ

ఆరెకుల భవన నిర్మాణ భూమి పూజకు ఆరె కులస్తులంతా తరలి రావాలని ఆరె కుల భవన నిర్మాణ భూమి పూజవాయిదా పడిందని ఆ కారణాలను తెలపటానికి పత్రికా సమావేశాలు నిర్వహిస్తూ ఆరే సంక్షేమ సంఘం సభ్యులను ఆరెకులాన్ని లింగంపల్లి కిషన్రావు తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ ఆరోపించారు. మంగళవారం ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 15న ఉప్పల్బాగాయత్లో భూమిపూజ జరగవలసిన ఆరెకుల ఆత్మ గౌరవ భవన శంఖుస్థాపన కార్యక్రమం వాయిదా వేసిన దానిని పురస్కరించుకుని సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకత్వం ఈ సమావేశం ఏర్పాటు చేశామనిఅన్నారు. ఆరె కుల సంక్షేమ సంఘం నిబంధనలకు విరుద్ధంగా సంఘానికి నష్టం జరిగే విధంగా ప్రవర్తిస్తున్నాడని అందువల్ల లింగంపల్లి కిషన్ రావు ను స్టీరింగ్ కమిటీ చైర్మన్ పదవి నుండి గతంలోనే తొలగించామని అయినా తన పద్ధతి మార్చుకోకుండా కులసంఘంలో తన ఉనికిని కాపాడుకునే కుట్రలతో తొలగించిన స్టీరింగ్ కమిటీ చైర్మన్గా మీడియాలో ప్రకటనలు ఇస్తున్నాడని ఈ దుర్మార్గపు చర్యలను ఆరెసంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ నెల 20న హైదరాబాద్లో జరుగబోయే నూతన కమిటీ లో స్టీరింగ్ కమిటీ నూతన చైర్మన్ ఎన్నిక, ఆరె కుల ఆత్మ గౌరవ భవన భూమి పూజ తేదీలను ఖరారు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు మోర్తాల చందర్రావు ఉపాధ్యక్షులు జెండా రాజేష్,సలహాదారు రాంబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలేరావు, ప్రభాకర్రావు, సదానందంలు పాల్గొన్నారు.

శ్రీగట్టుమల్లన్న బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామ పరిధిలోని శ్రీ గట్టుమల్లిఖార్జున స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గోడ పత్రికను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగ ఈవో మాట్లాడుతూ ఈనెల 18 మహాశివ రాత్రిరోజు గణపతి పూజ, శైవశుద్ధి పుణ్యవచనం, రుద్రాభిషేకం, రుద్రహోమం, రాత్రి 7 గంటలకు శివ కల్యాణం, పెద్దపట్నం, లింగోద్భవ కాలంలో స్వామి వారికి నవరసాభిషేకం జరుపబడునని తెలిపారు. ఈ నెల 18 నుండి మార్చి 22 ఉగాది వరకు జాతర జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో ఎంపిపి కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జెడ్పిటిసి చాడ సరిత మల్లీకుదుర్ల సర్పంచి గోదెల రాజిరెడ్డి, నారాయణగిరి సర్పంచి సోమిరెడ్డి, పేరబోయిన రవియాదవ్, మల్లి కుదుర్ల ఉపసర్పంచి సురేష్ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, బారాసా మండల అధ్యక్షుడు ఎం నర్సింగరావు, ఆలయ డైరెక్టర్లు వెంకటేశ్వర్ రెడ్డి,సత్యనారాయణ, గంటె బాలకోంరయ్య,చిట్టిమల్ల కుమారస్వామి, శ్రీలత, మహేందర్ రెడ్డి, సాయిమల్లు, దేవాలయ అర్చకులు వినయ్ శర్మ మహేష్ పరిచారికలు పాల్గొన్నట్లు తెలిపారు.

పోస్టల్ బీమా సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కాజీపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోస్టల్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. కాజీపేట విష్ణుపురి వాటర్టాంక్ సమీపంలో మంగళవారం మాజి కార్పొరేటర్ గుంటి కుమారస్వామి ఆధ్వర్యంలో పోస్టల్ భీమా శిబిరాన్ని ఏర్పాటు చేయగ కార్యక్రమానికి రావు పద్మ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రధాని మోది ప్రవేశపెట్టిన భీమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాజీపేట ప్రాంత ప్రజలకు చేయించడానికి శిబిరాన్ని ఏర్పాటు చేసి అర్హులైన పేదవారికి, అసంఘటిత కార్మికులకు సుమారు 100 కు పైగా బీమా చేయించిన గుంటి కుమారస్వామి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాయిత కుమార్ యాదవ్, హరి, చంద్రశేఖర్, ఇర్ఫాన్, కరుణాకర్, వేణు, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



బోర్లు రిపేరు చేయండి బాబోయ్...

డివిజన్లో పలు కాలనీవాసుల ఆందోళన



నవతెలంగాణ-హసన్పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రంలో పలు బోర్లు పనిచేయకపోడంతో ఆయా కాలనీవాసులు ఆందోళనకు గురవుతున్నారు. వేసవి కాలం సమీపిస్తుండడంతో ఇటు మిషన్భగీరథ తాగునీటి సరఫరా లేక ఇటు బోర్లు పనిచేయక ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని సంబంధిత అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం గ్రేటర్ 66వ డివిజన్పరిధి శివాజీనగర్ కాలనీలో చేతి పంపు పనిచేయక పోవడంతో స్థానిక కాలనీవాసులు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. అదే కాలనీలో మరోబోరు చేతి పంపు లేక నిరుపయోగంగా ఉందని ఈ విషయంపై కార్పోరేషన్ అధికారులు తక్షణమే స్పందించి చేతి పంపు లేని బోరుకు మోటారు ఫిట్ చేసి కాలనీలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానిక కాలనీవాసులు అధికారులను వేడుకుంటున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే...

ఏండ్ల కల సాకారం ... డివిజన్ ప్రజల హర్షం

నవతెలంగాణ-హసన్పర్తి



గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం నుంచి సుభాష్ విగ్రహం వరకు ఇటీవల నిర్మించిన మేయిన్ సీసీ రోడ్డు ప్రజలకు సౌకర్యంగా అందంగా రూపొందించబడింది. గతంలో ఆత్మ మార్కెట్ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్ కాంట్రాక్టర్గా వేసిన మేయిన్ సీసీరోడ్డు మిషన్భగీరథ పైపులైన్వల్ల పూర్తిగా ధ్వంసమై ప్రయాణానికి వీలులేకుండా ప్రమాదకరంగా మారింది. దీంతో కొన్ని ఏండ్ల పాటు ఇబ్బందిపడిన డివిజన్ ప్రజలకు రెండవసారి ఎమ్మెల్యే ఆరూరి రమేష్, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ చొరవతో మేయిన్రోడ్డుకు పూర్వవైభవం వచ్చినట్లు అయ్యింది. గత ఐదు సంవత్సరాల క్రితం నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణం వల్ల దెబ్బతినడంతో పాలకులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో డివిజన్ ప్రజలు పలుమార్లు పాలకులకు, అధికారులకు ఫిర్యాదులు చేయడంతో మెయిన్రోడ్డుకు మోక్షం లభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-హనుమకొండ



నేడు జరిగే సంత్ సేవా లాల్ 284వ జయంతి వే డు కలను విజయవంతం చేయా లని గోర్ బంజారా అధ్యక్షులు బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం వరం గల్ ప్రెస్క్లబ్లో జయంతి వే డుకల పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకుని హనుమకొండ వేయిస్తంభాల గుడి నుండి అంబేద్కర్ (గిరిజన భవన్) భవన్ వరకు గోర్ బంజారాల కళాకారుల ముత్యాలతో కనివిని ఎరుగని మహా ర్యాలీ నిర్వహిస్తున్నామని ఈ ర్యాలీకి హన్మకొండ వరంగల్ కాజీపేట నుండి వేలాదిమంది బంజారాలు తరలిరావాలని పిలుపునిచ్చారు. అలాగే అంబేద్కర్ భవన్లో బోగ్బందార్ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, పోలీస్కమిషనర్, ప్రభుత్వ చీఫ్విప్ దాస్యం వినయ్భాస్కర్, కుడా చైర్మన్ సుందర్రాజ్యాదవ్, మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్లు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ బాధ్యులు రవీందర్ జవహర్లాల్, లోక్నాయక్, కరుణాకర్ సమూలాల్,వెంకట్ జాదవ్లు పాల్గొన్నారు.

ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సురేష్నాయక్



నవతెలంగాణ-నల్లబెల్లి

నల్లబెల్లి నూతన ఎస్ఐగా సురేష్నాయక్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈ పోలీస్ స్టేషన్లో పనిచేసిన ఎస్ఐ రాజారామ్ అవి నీతి ఆరోపణలు ఎదుర్కొని సస్పెండ్ కావడంతో ఆయన స్థానంలో నర్సంపేట ఎస్ఐగా విధులు నిర్వర్తించిన సురేష్నాయక్ను నల్లబెల్లి పోలీస్స్టేషన్కు బదిలీ చేస్తూ వరంగల్ సీపీ రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేయగా బాధ్యతలు చేపట్టారు.

జీపీ నిధుల దుర్వినియోగం పై విచారణ

నవతెలంగాణ-దంతాలపల్లి



మండలంలోని బీరీశేటిగూడెం గ్రామంలో 2019-20 ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీ నిధులు 37316 రూ దుర్వినియోగం అయినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేసి బాధ్యులైన పంచాయతీ కార్యదర్శి శ్రీహరిని ఆరు నెలల క్రితం సస్పెండ్ చేసినట్లు డిఎల్పిఓ శేర్పుద్దిన్, ఎంపీఓ అప్సర్ పాషా తెలిపారు. మంగళవారం నిధుల దుర్వినియోగంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి డిపిఓ కి నివేదిక అందజేయున్నట్లు వారు తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల



సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా మండలంలోని పెద్ద కిష్టాపురం పంచాయతీ అంజనా పురం గ్రామంలో జరిగే భోగి భండారు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిఎస్పి పార్టీ మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న కోరారు. స్థానిక పోలీసు స్టేషనులో సేవాలాల్ జయంతి ఉత్సవాల కరపత్రాలను ఎస్సై బానోత్ వెంకన్న మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 15న సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఉదయం 8 గంటలకు నిర్వహించనున్న భోగి బండారు కార్యక్రమానికి ప్రజలు, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు వాంకుడోత్ చిట్టి బాబు, సంతోష్, జీవన్, వెంకి,ప్రశాంత్, నరేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

యాసంగి కొనుగోళ్ళకు ఏర్పాట్లు : డీసీఎస్ఓ రోజా రాణి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2022-23 యాసంగి (రబీ) సీజన్లో ధాన్యం కొనుగోళ్ల కోసం జిల్లావ్యాప్తంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రోజా రాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఎక్కడెక్కడ అయితే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారో ప్రస్తుతం కూడా ఆయా ప్రాంతాల్లో కొనుగోల్లను చేపట్టే దిశలో ముందుకు సాగుతున్నామని, గతంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ఐకెపి ఆధ్వర్యంలో కలిపి 199 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత యాసంగి సీజన్లో 2 లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని స్వీకరించాలని రాష్ట్రస్థాయి అధికారుల నుండి ఆదేశాలు అందాయని చెప్పారు. 2021-22 యాసంగి (రబీ) సీజన్లో ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 75శాతం సీఎంఆర్ బియ్యన్ని సేకరించామని తెలిపారు. 2021-22 ఖరీఫ్ సీజన్లో దాదాపు 100శాతం సీఎంఆర్ రైసును సేకరించామని వివరించారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మద్ది అంజలి

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని కునూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థిని మద్ది అంజలి రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వేజ్ తెలియజేశారు. ఈనెల 12, 13 తేదీలలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగిన రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఈనెల 16,17న చత్తీస్‌గడ్‌లో జరిగే జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైందని తెలియజేశారు.ఈ సందర్భంగా అంజలిని, పిఈటి యాదగిరిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, చంద్రమోహన్,రవి, గిరిజ, ప్రభాకర్, స్వరూప,అనిల్ ,వేణు, సిరాజుద్దీన్, కరుణశ్రీ, శంకర్, ఉమా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విరమణ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



తెలంగాణ హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రైస్ మిల్ యజమానులకు మిల్ డ్రైవర్స్ యూనియన్ మధ్య జరిగిన చర్చలు సఫలమయ్యాయి. గత 13 రోజులుగా రైస్ మిల్ డ్రైవర్లు తమ యొక్క డిమాండ్ల సాధన కోసం సమ్మె చేసి యజమానులతో చర్చించి డిమాండ్లు సాధించుకోవడం జరిగింది.పెరిగినటువంటి వేతనాలు ఉన్న జీతాల పైన అదనంగా 2500 రూపాయలుగా, ప్రతి సంవత్సరం దీపావళికిచ్చేటువంటి బట్టల పైసలు 4200 రూపాయలుగా నైట్ ఓటి 525 రూపాయలుగా నిర్ణయించడం జరిగింది. ఈ అగ్రిమెంటు డిసెంబర్ 1 -2022 నుండి నవంబర్ 30-2024 వరకు అమల్లో ఉంటుంది. ఈ చర్చల్లో యాజమాన్యాల వైపు నుండి తోనుపునూరి వెంకటేశ్వర్లు, ఓలం కృష్ణమూర్తి, తోనుపునూరి భాస్కర్, చిల్లంచర్ల సతీష్,మిల్ డ్రైవర్ యూనియన్ నుండి శివారపు శ్రీధర్, రావాడ శ్రీనివాస్, ఎండి హబీబ్, బొల్లోజు వెంకన్న, పోతుల శేఖర్ ఎన్నమాల మహేష్, అల్లరి ఎల్లయ్య, ఎస్ కే రహిమాన్, ఎస్ కే యాకూబ్ పాషా, ఎస్ కే రఫీ, కొంగరి శ్రీనివాస్, తీగల వెంకన్న, గాజగోని వీరన్న, ధరావత్ రవి, ధరావత్ హనుమంతు, కొంగరి రమేష్ పాల్గొన్నారు.

జెసీబీ దొంగ అరెస్ట్

నవతెలంగాణ-జనగామ డెస్క్



జెసిబీలను ఎత్తుకుపోయిన దొంగను జనగామ పోలీసులు అరెస్ట్ చేసినట్లు జనగామ డిసిపి సీతారాం తెలిపారు. బుధవారం స్థానిక డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హర్యానా రాష్ట్రానికి చెందిన జెసిపి దొంగ ఎండి స్వాలేను అరెస్ట్ చేసి దొంగలించిన రెండు జెసిబిలను మీడియా ముందు ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ జనగామ పట్టణ సమీపంలోని సూర్యపేట రోడ్డులో కాలువపనులు జరుగుతుండగా జెసిబి డ్రైవర్ ఈ దొంగతనాలకు పాల్పడ్డట్లు తెలిపారు. ఒక నిందితుని అరెస్టు చేయగా మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు.దొంగతనాలకు పాల్పడుతున్న వారి పట్ల చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ దేవేందర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్ యాదవ్, ఎస్ఐలు శ్రీపతి, క్రైమ్ బ్రాంచి పోలీసులు పాల్గొన్నారు.

వీరజవాన్లకు ఘన నివాళులు

నవతెలంగాణ-తొర్రూరు



ప్రతి ఒక్క పౌరుడు దేశభక్తిని పెంపొందించుకోవాలని హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కేంద్రంలో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వీర జవాన్లకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్ మాట్లాడారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ల కుటుంబాలకు భారత దేశం రుణపడిఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ట్రెజరీ శ్రీరామ్ నవీన్, జనరల్ సెక్రటరీ మాచర్ల శ్రీనివాస్, డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్, మండల ప్రెసిడెంట్ కొండ్లి ఉమేష్, ఆర్ టి ఐ ప్రెసిడెంట్ గారరాజశేఖర్, డివిజన్ కమిటీ సభ్యులు శ్రీకాంత్, ఎన్విరాన్మెంట్ జనరల్ సెక్రటరీ వెంకటేష్, సోషల్ సర్వీస్ ప్రెసిడెంట్ గారవీరస్వామి, కన్స్యూమర్ సెల్ డివిజన్ ప్రెసిడెంట్ సతీష్, కమిటీ సభ్యులు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు నిందితుల అరెస్ట్

నవతెలంగాణ-గార్ల



మోటార్ల చోరీ కేసులో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పూసల తండాకు చెందిన భూక్య సుధీర్,భూక్య ఉమేష్, ఇస్లావత్ అశోక్ లు అనే ముగ్గురు వ్యక్తులు పుల్లూరు పంచాయతీ సూర్య తండాకు చెందిన భూక్య హరిలాల్ అనే రైతుకు చెందిన బోరు మోటార్‌ను చోరీ చేసినట్లు తెలిపారు. మోటార్‌ను స్వాధీనం చేసుకొని ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-పెద్దవంగర



క్షేత్రస్థాయిలో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని అవుతాపురం గ్రామంలో నిర్వహించిన ప్రజాగోస-బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు కానీ హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని సర్పంచులకు బిల్లులు అందక ఒకవైపు ఆత్మహత్యలు పాల్పడుతుంటే ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. పార్టీ పటిష్టతకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్చార్జ్ పనికరి యాకయ్య, మండల అధ్యక్షుడు బొమ్మరబోన సుధాకర్, జిల్లా కార్యదర్శి పరిపాటి రామ్మోహన్ రెడ్డి, ఎంపీటీసీ సాయిని ఝాన్సీ రవి, బూత్ అధ్యక్షుడు కోట కుమార్ పాల్గొన్నారు.

పోటాపోటీగా వెలసిన ఫ్లెక్సీలు

నవతెలంగాణ-దేవరుప్పుల

సీఎం కేసీఆర్ పుట్టిన రోజు వస్తుండగా బీఆర్ఎస్ నాయకులు... టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాథ్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఫెక్సీలు మంగళవారం సాయంత్రం దర్శనమిచ్చాయి.



ఆదర్శ వివాహాలతోనే కులరహిత సమాజం సాధ్యం

ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ నేతావత్ వెంకన్న

నవతెలంగాణ-మహబూబాబాద్



కుల, మతాంతర వివాహాలు చేసుకున్న వారు ఆదర్శంగా ఉండి కులరహిత సమాజం కోసం పాటుపడాలని, అంబేద్కర్ కలలు కన్నా కుల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్త్రీ ల వైద్య నిపుణులు డాక్టర్ నేతావత్ వెంకన్న కోరారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆదర్శ వివాహితుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమం రాగం రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంకన్న ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం ప్రేమ వివాహాలను ప్రోత్సహించాలని, అనేక చైతన్య వంతమైన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సామాజిక స్పృహ కలిగిన సంఘాలలో కెవిపిఎస్ కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. రోజురోజుకు దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టుటకు కెవిపిఎస్ అనేక విధాలుగా కృషి చేస్తుందని కొనియాడారు. ప్రేమ వివాహాలు ఎంతో గొప్ప వని కొంతమంది ప్రేమను సాకుగా చూపి తమ శారీరక అవసరాలు తీరాక అమ్మాయిలను మోసం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రేమించిన ప్రతి ఒక్కరు వివాహం చేసుకొని ఎదుటివారికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఆదర్శ దంపతులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యనమల కిరణ్ దుడ్డెల రామ్మూర్తి, నాయకులు మందుల మహేందర్, శేషం భిక్షం, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి రజాక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయి కుమార్, సూర్య ప్రకాష్, మచ్చ వెంకన్న, ఆదర్శ వివాహితులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సర్పంచ్ వెంకటనర్సింగరావు సస్పెండ్

నవతెలంగాణ-జఫర్‌గడ్



కాంగ్రెస్ పార్టీ జఫర్‌గడ్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బల్లెపూ వెంకట నరసింగరావు కాంగ్రెస్ పార్టీ బహిష్కరించినట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నూకల ఐలయ్య తెలియజేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్య ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మార్కెట్ చైర్మన్ అన్నే యిన బిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ జెడ్పిటిసి పట్టపురి సదయ్య గౌడ్ మాట్లాడుతూ జాఫర్‌గడ్ మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్ బల్లెపు వెంకట నర్సింగరావు అలియాస్ నరేష్ గారిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది అన్నారు. 2018 లో బల్లెపు వెంకటనర్సింగరావు అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ ఐతాను నేను సర్పంచిగా నిలబడతా అనీ మా దగ్గరకు వచ్చినప్పుడు ఇతను సున్నితమైన వ్యక్తి కాదు మాట మీద నిలబడుతని జాఫర్ గడ్ రామాలయంలో మీటింగ్ పెట్టుకోవడం జరిగింది. మీరు వచ్చింది బయట నుండి మీకు ఇక్కడ పరిచయాలు లేవు, మీరు టిఆర్ఎస్ పార్టీ నుండి టిక్కెట్ ఆశతో వచ్చారు అనీ అనడం జరిగిందీ. టీఆర్ఎస్ పార్టీ వారు మేము లోకల్ వ్యక్తికే ఇస్తాము నిన్న మొన్న వచ్చిన వ్యక్తులకు మేము టిక్కెట్ ఇవ్వం అనగానే మీరు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. నేను మీ పార్టీ నుండి నిలబడతా నేను రాముని భక్తుడిని బ్రాండ్ పేపర్ రాసిచ్చి నేను రాముని కాళ్ళ ముందు పెడుతున్న నేను సర్పంచ్‌గా గెలిచాక నేను పార్టీ మారాల్సి వస్తే నా సర్పంచ్ పదవికి పార్టీకి రాజీనామా చేస్తానని చెప్పి లిఖితపూర్వకంగా బాండ్ పేపర్ రాసి రాముని కాళ్ళ దగ్గర పెట్టి ప్రమాణం చెయ్యడం జరిగిందీ. అలాంటి నీచమైన వ్యక్తి గత నాలుగు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఆ రోజు నుంచి ఈరోజు వరకు కూడా కుటుంబ సమస్యలు కుటుంబ తగాదాలు తప్ప, పార్టీకి, ఊరుకు సేవ చేసిన సందర్భాలు ఏమీ లేవు, తిడుగులో ల్యాండ్ సమస్యలు జఫర్‌గడ్‌లో అసైన్డ్ ల్యాండ్ భూముల సమస్యలు,ఆయన సొంత అవసరాల కోసం నా దగ్గర కోట్లు ఉన్నాయని చెప్పి మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీలో చొరబడి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ప్రస్తావన లేకుండా ఉండడం జరుగుతుంది. గత రెండు సంవత్సరాలుగా సుమారుగా 22 లక్షల రూపాయలు గ్రామపంచాయితీలో పనిచేయకుండా అక్రమంగా వాడుకోవడం జరిగింది. కొంతమంది అఖిలపక్షం నాయకులు, దాంతోపాటు ఇదే అదునుగా భావించి కాంగ్రెస్ పార్టీ దెబ్బతీయాలని 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జాఫర్‌గడ్ గ్రామపంచాయతీని పరిపాలిస్తుందని. సర్పంచి అవినీతికి పాల్పడ్డడు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ వారు చెయ్యని తప్పులకు ఆరోపణలు చేస్తున్నారని అధికార టీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌ని తీసుకుంటున్నారని తెలుస్తోంది. నిజానికి జాఫర్‌గడ్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి ఉంటే ఇక్కడున్నటువంటి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నిజాయితీపరులు అయి ఉంటే మీకు ఓటు బ్యాంకు ఉన్నట్టయితే మీరు అవినీతిపరుడు అయినటువంటి సర్పంచిని తీసుకోవడానికి ప్రయత్నం చేసినట్లు అయితే మీకు ధైర్యం ఉంటే గుండె మీద చేయి వేసుకొని సర్పంచ్ నరసింగరావుని సర్పంచ్ పదవికి రాజీనామా చేయించి ఓట్లలో నిలబెట్టండి మేము కనీసం గుర్తింపు లేనటువంటి వ్యక్తిని తీసుకువచ్చి నిలబెట్టి ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండేటట్టు చేస్తాం, కానీ పక్కదారి పట్టి విలాసవంతమైన జీవితానికి అలవాటు పడినటువంటి వారిని చేర్చుకొని పైసలు అక్రమంగా సంపాదించుతున్నా అవినీతి పరులకు బుద్ధిచేప్పుతామనీ అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ తాటికాయల రాజేందర్, ఉప సర్పంచ్ నంచర్ల లత యాదగిరి, వార్డ్ మెంబర్స్ మంచాల మమత అనిల్, కుక్కల ఎల్లయ్య, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మామిడాల సోమనారాయణ, మండల అధికార ప్రతినిధి ఎండి హబీబ్ ఖాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ముక్తార్ అలీ, మాజీ సర్పంచ్ వెంకన్న, సముద్రాల సత్యనారాయణ, నీలం రాజయ్య, లంరాజు, మెరుగు రాజు,పెర్మయ్య మైదం విజయ్, సిద్ధం లింగయ్య, మామిడాల మధుబాబు, జిట్టబోయిన రవి, తదితరులు పాల్గొన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న మోదీ

సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి - తమ్మెర విశ్వేశ్వరరావు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు

నవతెలంగాణ-తొర్రూరు



భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఆదానీల రహస్య ఒప్పందాలను బహిర్గతంచేయాలని, ఆదాని ఆస్తులు వేలం వేయాలని, సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా స్థానిక ఎస్బిఐ, ఎల్ఐసి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశప్రధాని నరేంద్ర మోడీ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నారు అని ఆరోపించారు. ఆదాని ఆర్థిక సామ్రాజ్యం గాలి బుడగ లాంటిదని అది అవినీతి పునాదులపై నిర్మించిన సామ్రాజ్యం అని, నిజమైన పెట్టుబడులు లేని సట్ట వ్యాపారం స్టాక్ మార్కెట్ ద్వారా నిర్మించబడ్డ వ్యాపారం అని,హెడెన్ బర్గ్ సంస్థ నిర్వహించిన సర్వేలో ఆదాని గుట్టు రట్టయిందని తెలిపారు. ఎల్ఐసి సంస్థ 80 వేల కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా నుండి 5300 కోట్లు, నేషనల్ బ్యాంకు నుండి 7వేల కోట్లు, ఎస్బిఐ నుండి 25 వేల కోట్లు అనేక బ్యాంకుల నుండి ఆదాని కంపెనీలకు నరేంద్ర మోడీ ఆదేశాలతో అప్పులు ఇవ్వడం జరిగిందని, ఇప్పటికే వివిధ సంస్థల దగ్గర తీసుకున్న 10 లక్షల కోట్ల రూపాయలు ఆవిరైపోయాయని ఈ అవినీతిని నిర్మూలించకుంటే దేశ ఆర్థిక పరిస్థితి క్షీణించి భారత దేశ భవిష్యత్తు దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాని గ్రూప్ ఆస్తులన్నీ వేలం వేసి దేశాన్ని కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గట్టు శ్రీమన్నారాయణ, మండల సహాయ కారదర్శులు బందు మహేందర్, మంగళపల్లి మల్లయ్య, వీరన్న, యకాంతం,గణపురం లక్ష్మణ్,యాకయ్య, శ్రీనివాస్, కృష్ణ ,పి ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణతో ఉపాధి అవకాశాలు

మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్/దేవరుప్పుల



ఉచిత కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని నాంచారి మడూర్ గ్రామంలో జరుగుతున్న ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. మహిళా సాధికారత లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీ నిధి సహకారంతో రాష్ట్రంలో మొదటిసారిగా పాలకుర్తి నియోజకవర్గంలో 5 కోట్ల 10 లక్షల రూపాయలతో 3 వేల మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా శిక్షణ కొనసాగుతుండగా, మంత్రి ఎర్రబెల్లి ఆయా శిక్షణా కేంద్రాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న మహిళలతో కొద్దిసేపు మాట్లాడారు. శిక్షణ జరుగుతున్న తీరుని పరిశీలించారు. మహిళల కోరిక మేరకు వారితో ఫోటోలు దిగారు. అలాగే శిక్షణకు గైర్హాజరైన మహిళలతో ఫోన్లో మంత్రి మాట్లాడారు. హలో...! నేను శిక్షణ ఇస్తున్న సార్‌ను... మీరు ఇవ్వాళ ఎందుకు రాలేదంటూ ప్రశ్నించారు. మీకు బదులు మరొకరిని పెట్టమని మీ ఎమ్మెల్యే చెప్పారు. మీ మంత్రి ఆదేశించారు అంటూ ప్రశ్నించారు. వారి సమాధానాలు విన్నాక... నేను తెలుసా అంటూ ప్రశ్నించారు. అందరిలోనూ నవ్వులు పూయించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ శిక్షణకు క్రమం తప్పకుండా హాజరు కావాలని కోరారు. శిక్షణ అనంతరం ఉపాధి, ఉద్యోగావకాశాలకు భరోసా ఇచ్చారు. కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ గుంటుక యాదలక్ష్మి, యాకయ్య, ఎంపీటీసీ కుంభం సుకన్య, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, పట్టణ అధ్యక్షులు బింధు శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, శ్రీరామ్ సుధీర్, ఉప సర్పంచ్ శ్రీరామ్ రాము, పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, ఏపీఎం నరేంద్ర కుమార్, కుమారస్వామి, సమ్మయ్య, అంజయ్య, ఉపేందర్, అనిల్, మనోజ్, మహేష్ పాల్గొన్నారు.

లావాదేవీలపై అప్రమత్తత అవసరం : కలెక్టర్ శశాంక్

నవతెలంగాణ-మహబూబాబాద్

సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా పెరుగుతున్న తరుణంలో ఆర్థిక లావాదేవీలపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. మంగళవారం రైల్వే స్టేషన్ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో లీడ్ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చేపట్టిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు - 2023 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా ఊపి 2 కిలోమీటర్ల"వాకథాన్"ను ప్రారంభించారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజి నుంచి తహశీల్దార్ కార్యాలయం ఈ వాక్ తాన్ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానం రోజు రోజుకి పెరుగుతున్న తరుణంలో మోసాలు పొంచి ఉంటాయని, ఏటీఎం కార్డులకు వచ్చే ఓటీపీలను ఎవరికి చెప్పరాదని అదే విధంగా ఈమెయిల్ ఐడిలకు ఉండే పాస్వర్డ్‌లను ఎవరికీ ఇవ్వరాదన్నారు. ఆర్థిక మోసాలకు గురైన వారు 1930, 14448 టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ ఆర్.సత్యనారాయణమూర్తి, జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి అనిల్ కుమార్, రమేష్, జిల్లా ఎఫ్‌సీఎల్ కౌన్సిలర్లు, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇంట్లో గొడవపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-నెల్లికుదురు

ఇంట్లో గొడవపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని రావిరాల గ్రామంలో చోటు చేసుకుంది. నెల్లికుదురు ఇన్చార్జి ఎస్ఐ లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రావిరాల గ్రామంలోని భాషా బోయిన సాయిలు (55) ఆయన మద్యం త్రాగడానికి డబ్బులను భార్యను అడగడం జరిగింది. దీంతో ఇంట్లో ఉన్న 50 కేజీల బియ్యం బస్తాన్ని ఎత్తుకొన ఇంటి ముందు ఉన్నటువంటి సీసీ రోడ్డు మీదపడి ఉండగా కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకెళ్లి మంచంలో పండుకోబెట్టారు. తెల్లారి చూసేసరికి అతను చనిపోయినట్లు కూతురు భవాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగారెడ్డి తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే దేశం పురోగతి : ఎమ్మెల్యే రెడ్యా

నవతెలంగాణ-దంతాలపల్లి



బీఆర్ఎస్ తోనే దేశం పురోగతి సాధ్యపడుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. మండలంలోని దొనకొండ, గున్నేపల్లి, గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చొప్పరి శ్రీను(36), ఐయ్య ఉప్పలయ్య (57) కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వల్లాద్రి మల్లారెడ్డి, సర్పంచ్ చొప్పరి ఉ ప్పలయ్య, ఎంపీటీసీ బద్రు నాయక్, కడుదుల మధుకర్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

హాథ్ సే హాథ్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పెద్దవంగర

పాలకుర్తి నియోజకవర్గంలో నేటి నుంచి సాగే హాథ్ సే హాథ్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీకి పూర్వవైభవం వచ్చిందని, ఇదే స్ఫూర్తితో పార్టీకి అధికారమే లక్ష్యంగా శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పబ్బతి సంతోష్, ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, పట్టణ యూత్ అధ్యక్షుడు అనపురం వినోద్ గౌడ్, యూత్ సంయుక్త కార్యదర్శి గిరగాని బాలరాజు, సీనియర్ నాయకులు దుంపల హరీష్, చెరుకు సత్యం, ఆవుల మహేష్ పాల్గొన్నారు.

అద్దె బస్ డ్రైవర్స్ జీతాల పెంపు : కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు డిపోలోని వివిధ ప్రాంతాలకు నడుస్తున్న హెయిర్ బస్ డ్రైవర్స్ వేతనాలను పెంచుకోవడం జరిగిందని ఎయిర్బస్ డ్రైవర్ అడ్ క్లీనర్స్ యూనియన్ తొర్రూర్ డిపో గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి రవి తెలిపారు. మంగళవారం హెయిర్ బస్ యజమానులకు, డ్రైవర్స్ కు మధ్య జరిగిన చర్చల అనంతరం ఆర్డినరీ బస్సు డ్రైవర్ జీతం నెలకు 13 వేల నుండి 15వేల 250 వరకు, ఎక్ప్రెస్ బస్సు డ్రైవర్ జీతం నెలకు 13,500 నుండి 15,800 వరకు పెంచ్చుకోవడం జరిగిందని తెలిపారు. రెండు సంవత్సరాలకొకసారి ఈ జీతాల పెంపు అగ్రిమెంట్‌లో ఉంటుందని ఆయన అన్నారు.ప్రతి సంవత్సరం ఒక జత బట్టలు, ప్రతి దసరకు పండగ బోనస్ తోపాటు ఇతర సౌకర్యాలు కల్పించడానికి యజమానులు అంగీకరించారని ఆయన తెలిపారు.తొర్రూరు డిపో పరిధిలో 46 హెయిర్ బస్సులు ఉండగా సుమారు 90 మంది డ్రైవర్లకు ఈ జీతాల పెంపుతో లబ్ధి చేకూరనున్నదని రవి తెలిపారు.రెండు దాఫాలుగా జరిగిన ఈ చర్చలలో హెయిర్ బస్ యజమానుల సంఘం రీజనల్ అధ్యక్షుడు జడ్డప రెడ్డి వెంకట్ రెడ్డి, మిరియాల సతీష్ రెడ్డి, అనుమండ్ల రామిరెడ్డి, మిరియాల నాగిరెడ్డి, ప్రభాకర్ రెడ్డితో పాటు యూనియన్ అధ్యక్షులు బల్ల దేవేందర్, భూక్య స్వామి, భరణి, నవీన్, రవి, భాస్కర్, శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారస్తులు నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-గార్ల



పురుగు మందుల వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలు పాటించకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎడిఎ యం.లక్ష్మి నారాయణ, మండల వ్యవసాయ అధికారి కావటి రామారావులు అన్నారు.మండల కేంద్రంలో ఉన్న పలు పురుగుల మందుల షాపులలో వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలుపు మందులను రైతులకు అమ్మేటప్పుడు సరైన మోతాదు ప్రకారం ఇవ్వాలని, డోస్ ఎక్కువైతే పంటలు దెబ్బతినే అవకాశం ఉందని రైతులకు పూర్తి సూచనలు ఇచ్చి అమ్మకాలు కొనసాగించాలని డీలర్‌లను ఆదేశించారు.ప్రస్తుతం వరి పంటలలో సూక్ష్మ పోషకాల లోపం ఉండటం వలన వరి ఎదుగుదల లోపిస్తుందని దిని నివారణకు సూక్ష్మ పోషకాలైన యూరియా 25 కేజీలు, పోటాష్ 20 కేజీలు పై పోటుగా పిచికారి చేయాలని రైతులకు సూచించారు.ఫైర్ వేసిన వెంటనే సూడోమోనాస్, పిఎస్ బిల్లను ఇసుకలో వేసుకుని చల్లుకోవాలని రైతులకు సూచించారు. ప్రోవిజనల్ సర్టిఫికెట్‌ను లైసెన్స్‌లో పొందుపరచిన పురుగు మందులను విక్రయించాలని సూచించారు.

ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-గార్ల



మారుతున్న జీవనశైలికి అనుగుణంగా బాలికలు ఆరోగ్య విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అయుష హెూమియో వైద్య అధికారిణి పి.జ్యోతి అన్నారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు అధ్యక్షతన హెల్త్ కమ్యూనిటీ సెంటర్ ఆయుష్ హోమియో కేంద్రం అధ్వర్యంలో బాలికల ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. జ్యోతి మాట్లాడుతూ బాలికలలో వస్తున్న సమస్యలు ఎక్కువగా రక్తహీనత,రుతుచక్రంలో మార్పులు ఎస్టిడి, పీఎంఎస్ గర్భాశయ సమస్యలు రాకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. బాలికలు మంచి సమతుల్య ఆహారము పాలు,గుడ్లు,ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బాలికలకు ఆయుష్ ఆరోగ్యఆరోగ్య కరదీపిక పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ స్టాఫ్ స్వరూప రాణి,కళాశాల అధ్యాపకులు ఆనంద్ కుమార్,కె.సురేష్, జోగ్యరవీందర్, సోమన్న, టీ నాగేశ్వరరావు, శ్రీనివాస్, సుజాత, పి.నాగేశ్వరావు, నాన్ టీచింగ్ స్టాఫ్ విమల, అంబేద్కర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర



మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్ సోదరుడు శ్రీరామ్ సంతోష్ (48) గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సంతోష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని అన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్న ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక బిక్షపతిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. మంత్రి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, ముత్తినేని శ్రీనివాస్, బోనగిరి లింగమూర్తి, ఉపసర్పంచ్ రాము, బానోత్ వెంకన్న, కుమారస్వామి, సమ్మయ్య పాల్గొన్నారు.

నిధులు లేకనే సర్పంచ్‌ల ఆత్మహత్యలు : షర్మిల

నవతెలంగాణ-దేవరుప్పుల



గ్రామ పంచాయతీ నిధులు లేక సర్పంచ్‌లు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని వైయస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ప్రజా ప్రస్థానం పాద యాత్ర మంగళవారం మండలంలోని కోలుకొండ గ్రామంకు చేరింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం లెక్కనే మంత్రులు తయారయ్యారని,రాష్ట్రం మొత్తం దిక్కుమాలిన పాలన నడుస్తుందని, మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని 4న్నర లక్షల కోట్ల అప్పుల కుప్ప చేశారని ఎద్దేవా చేశారు. ఇంత అప్పు చేసి దేనికి డబ్బు లేదు. కొత్తగా పెన్షన్లు లేవు. ఇంట్లో ఒకరికే పెన్షన్ మాత్రమే ఇస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో అప్పుల పాలు అయ్యి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, 5 వేల రూపాయలు రైతు బంధు ఇస్తే రైతులు కోటీశ్వరులు అవుతారా..? అని ప్రశ్నించారు.మళ్ళీ ఎన్నికలు వస్తున్నాయి.ఈ సారి కేసీఅర్‌ను నమ్మితే రాష్ట్రాన్ని ఎవడు బాగు చేయలేడని,మళ్ళీ అధికారంలోకి రావడం కోసం,ఈ సారి గిరిజన బంధు,బిసిబంధు అంటాడు. నమ్మి మళ్ళీ మళ్ళీ మోస పోవద్దని కేసీఅర్ ఆగడాలకు ప్రతిపక్షాలు కారణమని ఆమె అన్నారు.కాంగ్రెస్, బీజేపీలు రాష్ట్రంలో కేసీఅర్‌కు అమ్ముడు పోయాయి. తెలంగాణలో మాట మీద నిలబడే నాయకుడు లేడని, మాట మీద నిలబడేందుకు పార్టీ పెట్టా. వైఎస్సార్ సంక్షేమ పాలన మళ్ళీతీసుకురావాలని, వైఎస్సార్ ప్రతి పథకాన్ని అద్భుతంగా అమలు చేస్తాం, పార్టీ జెండాలో,అజెండాలో వైఎస్సార్ ఉన్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చింతకింది శ్రీహరి పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల కేంద్రంలో మంగళవారం కడవెండి గ్రామ ఉప సర్పంచ్ కాశబోయిన నగేష్ జన్మదినోత్సవంసందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్య క్షులు తీగల దయాకర్ గౌడ్, మండల ముఖ్య నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, ప్రధాన కార్యదర్శి చింత రవి, ఏఎంసి డైరెక్టర్ కూతాటి నర్సింహా, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి, సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య,కాశబోయిన మల్లేష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు, మండల యూత్ అధ్యక్షులు బానోత్ నవీన్ నాయక్, సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, నాయకులు బిల్లా యాదవరెడ్డి, తోటకూరి కిష్టయ్య, గుండె రమేష్, గాదరి శ్రీకాంత్, పానుగంటి కృష్ణ, అరుణ్, సామ్రాట్ పాల్గొన్నారు.







తహరాపూర్ లో పశుగర్భకోశ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని తహరాపూర్‌లో పశుసంవర్ధక శాఖ ఆధ్వ ర్యంలో మంగళవారం ఉచిత పశుగర్భకోశ వ్యాధి నిర్ధా రణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ 52 ఆడ పశువులకు సూడి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, 21 దూడలకు నట్టలనివారణ మందులు, 3 4 పశువులకు సాధారణ చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటికొండ మౌనిక రవికిరణ్, ఎంపిటిసి గొట్టిముక్కల స్వాతి విష్ణు, వీఎల్‌వో రమేష్‌బాబు, జేవీవో సారంగం, వీఏ సదానందం, రైతులు పాల్గొన్నారు.

కాపు సంఘం యూత్ రాష్ట్ర కార్యదర్శిగా పరమేష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర యూత్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా వరంగల్ నగరానికి చెందిన కొరివి పరమేష్ పటేల్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య పటేల్‌లు పరమేష్ కు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈసందర్భంగా కొండ దేవయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని కాపుసంఘం యువతను సంఘటిత పరుస్తూ వారి వారి సమస్యల పరిష్కారానికి ముందుండాలని పరమేష్‌ను కోరారు. త్వరలోనే వరంగల్, హనుమకొండ, ములుగు జిల్లాలలో అన్ని కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు గైనేని రాజన్ బాబు, రాష్ట్ర కార్యదర్శి బండి కుమారస్వామి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెరికేటి శ్రీధర్‌లు పాల్గొన్నారు.

హోం కంపోస్ట్ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలి

నవతెలంగాణ-కాజీపేట

ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ కార్యవర్గ సమావేశాన్ని కార్యదర్శి పెండ్లి ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన నిట్ వరంగల్ క్వార్టర్స్ అధికారిక కార్యాలయంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హాస్టల్, అపార్ట్మెంట్, గృహ సముదాయాలలో కమ్యూనిటీ కంపోస్ట్, హోం కంపోస్ట్ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని సమావేశంలో తీర్మానించడం జరిగింది. ఇట్టి విషయంపై గతంలో మున్సిపల్ కమిషనర్ ప్రావీణ్య కి మెమోరండం సమర్పించి మున్సిపల్ సిబ్బంది సహకారం కోరడం జరిగింది.

ఎన్ఐటి హాస్టల్స్, కాకతీయ యూనివర్సిటీ, కాకతీయ మెడికల్ కాలేజ్ హాస్టల్స్ తదితర ప్రదేశాలలో విస్తతంగా మున్సిపల్ సిబ్బంది సహకారం అందించాలని కమిషనర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాఘవులు, ఏఆర్సి రెడ్డి, వెంకటేశ్వరరావు, వెంకయ్య, సురేష్ బాబు, సునీల్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 16 వరకు ఎండి హోమియో యాజమాన్య కోట సీట్ల భర్తీ

నవతెలంగాణ-మట్టెవాడ

రాష్ట్రంలోని ప్రైవేట్ ఎండి హెూమియో వైద్య సీట్ల భర్తీకి వెబ్ ఆప్షన్లకు కాళోజి నారాయణ రావు ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. పీజీ హెూమియో, కోర్సులో యాజమాన్య కోటా సీట్లను ఈ ప్రకటన ద్వారా భర్తీ చేయనున్నారు. అభ్యర్థుల నమోదుచేసిన ఇట్టి వన్ టైం ఆప్షన్ల ద్వారా అన్ని విడతల కౌన్సిలింగ్ లకు సీట్ల కేటాయింపులు జరుపనున్నారు. అర్హులైన అభ్యర్థుల ఆన్‌లైన్‌లో ఈనెల 15న ఉదయం 9 గంటల నుంచి 16న సాయంత్రం 6 గంటల వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. మరింత సమాచారానికి యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపారు.

హత్ సే హత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జీ నమిండ్ల



నవతెలంగాణ-పర్వతగిరి

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టిన హత్ సే హత్ జోడో యాత్రను ఈ నెల 16 న వర్ధన్నపేట నియోజక వర్గంలో చేపడుతున్న క్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజక వర్గ ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.పర్వతగిరి మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో హత్ సే హత్ జోడోయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నామిండ్ల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొనిమాట్లాడారు. ఐనవోలు నుండి వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వరకు జరిగే యాత్రలో వర్ధన్నపేట నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉన్న పర్వతగిరి మండలం లోని ప్రతి గ్రామంనుండి కాంగ్రెస్ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలనీ. కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు, ఎంపిటిసి బోట్ల మహేంద్ర, సునీల్‌రావు,గంగాధర్‌రావు, సురేందర్‌రావు,వెంకట్ రెడ్డి, సమ్మయ్య,ఓరుగంటి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాంచందర్‌రావు,గొడుగు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నాయిబ్రాహ్మణ మండల అధ్యక్షుడిగా నాగవెల్లి శ్రీను

నవతెలంగాణ-నడికూడ



మండలకేంద్రంలోని రైతు వేదిక భవనంలో నడికూడ మండలంలోని వివిధ గ్రామాలనాయి బ్రాహ్మణులు మంగళవారం హనుమకొండ జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు తూములరఘువీర్, పరకాల మండల అధ్యక్షుడు తూముల బాబు ఆధ్వర్యంలో నడికూడ మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా నాగవెల్లి శ్రీను ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా బెల్లంకొండ మొగిలి, మాచర్ల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా మేడిపల్లి శ్రీను, కోశాధికారి మేడిపల్లి శ్యాం ప్రసాద్, ఉపాధ్యక్షులుగా చెన్న రాజేష్, కందికొండ భాస్కర్, కురిమిల్లా రాజు, మురహరి రాజు, చెన్న గణేష్, చెన్న కుమారస్వామి, చెన్న రవీందర్, ఓదెల ప్రసన్న కుమార్, చెన్న రవీందర్‌లను నియమించారు. ఈ సందర్భంగా నాగవెల్లి శ్రీను మాట్లాడుతూ తనఎన్నికు సహకరించిన జిల్లా అధ్యక్షులకు, పరకాల మండల అధ్యక్షులకు నాయి బ్రాహ్మణ సభ్యులకందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, మొగిలి, సాంబయ్య, లక్ష్మణ్, పూర్ణచందర్, శ్రీనివాస్, నరేష్, సాయి, రాజకుమార్, రమేష్ లక్ష్మణ్, కార్తీక్, రవి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్‌కు కుర్చీలు బహుకరించిన సర్పంచ్

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని రాయపర్తి గ్రామంలో అంగన్వాడి సెంటర్లో మంగళవారం ఐఎల్‌ఏ ట్రెనింగ్ అంగన్వాడి సిడిపిఓ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ రావుల సరితరాజిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లు మహిళా మణులకు చిన్న పిల్లలకు ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. గర్భిణీ స్త్రీల గురించి అంగన్వాడి టీచర్లు పలు సూచనలు చేయడం జరుగుతుందని వారి సూచనలను తప్పకుండా పాటించాలని కోరారు. ఈ సందర్భంగా తల్లులు కింద కూర్చున్నందుకు కష్టమవుతుందని సర్పంచ్ 20 కుర్చీలను అంగన్వాడి సెంటర్లకు బహుకరించారు. సర్పంచ్ దాతత్వాన్ని సిడిపిఓ అంగన్వాడీ టీచర్లు గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ బిక్షపతి, సూపర్వైజర్ రోజా రాణి, అంగన్వాడి టీచర్లు మహిళలు పాల్గొన్నారు.

దుర్గామాత విగ్రహ ప్రతిష్టకు హాజరైన ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని ఆసరవెల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన దుర్గామాత విగ్రహ ప్రతిష్టకు హాజరైన నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. దుర్గామాత విగ్రహ ప్రతిష్టకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్ గౌడ్, గందె శ్రీనివాస్ గుప్తా, ఆసరవెల్లి సర్పంచ్ నునావత్ రాజు, మేడపల్లి సర్పంచ్ తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అజ్మీర బాసు, నడికుట్ల వెంకన్న, బద్రీనాథ్, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



సైక్లింగ్‌తో సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్యే గండ్ర







నవతెలంగాణ-శాయంపేట

ప్రతి ఒక్కరూ ప్రతిరోజు సైక్లింగ్ చేయడం వల్ల ఆరోగ్యవంతంగా ఉంటారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. శాయంపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం హెల్త్ మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పాల్గొని సైక్లింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిరోజు సైకిల్ తొక్కడంవల్ల బిపి, షుగర్ వ్యాధులు దరిచేరవని, పొల్యూషన్ కు గురికాకుండా ఉంటామన్నారు. సైక్లింగ్ చేయడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరు విధిగా ఒక గంట పాటు సైక్లింగ్ చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, ఉపసర్పంచ్ సుమన్ పాల్గొన్నారు.

వేలేరు : ఆరోగ్య పరిరక్షణకు సైక్లింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మండల కేంద్రం వేలేరులోని జెడ్పి హెచ్ఎస్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ఆల్బెండజోల్ మాత్రలతో నులిపురుగుల నిర్మూలన, పోషకాహారం వల్ల ఉపయోగాలు, మరుగుదొడ్లను వాడడం వల్ల ఉపయోగాలు వంటి నినాదాలతో అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో డాక్టర్ ఆనందకుమార్, సూపర్ వైజర్ కుమారస్వామి, హెల్త్ అసిస్టెంట్ కె రమాదేవి, ఆశాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : శారీరక వ్యాయామంతో రోగాలు దరిచేరవని, యోగా లాంటి ఆరోగ్య సూత్రాలను కూడా ప్రతి ఒకరు పాటించాలని ప్రతిరోజు ఉదయం లేవగానే అరగంట సేపు వ్యాయామం చేయాలి ఎలాంటి రోగాలు కూడా ఉండవు మనసు ప్రశాంతంగా ఉంటుంది రోజు మనం పని ఒత్తిడి ఆఫీస్‌లో ఒత్తిడి వంటి కారణముల వల్ల మన ఆరోగ్యంగా ఉండాలంటే యోగచేయాలని ప్రతి ఒక్కరూ దీనిని అలవర్చుకోవాలి 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధుపిలుపునిచ్చారు.

హనుమకొండ పోచమ్మ కుంట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సైకిల్తాన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ దీప్తి, హెల్త్ సూపర్‌వైజర్ దొంతోజు ఉపేంద్ర చారి, శరత్, ఏఎన్ఎం అనిత, ఆశా రజిత, తదితరులు పాల్గొన్నారు.

పుల్వామా దాడి అమరులకు జోహార్లు





నవతెలంగాణ-దామెర

దామెరలోని ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ అమరులైన వీరులకు ఘన నివాళి అర్పించారు అనంతరం దేశంశాంతి భద్రతల కోసం అనునిత్యం పాటుపడి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరులైన వీరులను స్మరించుకున్నారు. నేటితరం విద్యార్థులకు ఈ విషయాన్ని గుర్తు చేయడం వారి స్ఫూర్తిదాయక జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. దేశ శ్రేయస్సు కోసం ఒక సైనికుడిగా నిరంతరం పాటుపడాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దినేష్ రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ మణికుమార్, ఇన్చార్జి కుమారస్వామి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : దేశ సైనిక అమరవీరులకు ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని వివిధ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణంలో పుల్వామా అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఫిబ్రవరి 14న దేశం కోసం ప్రాణాలు అర్పించిన జవాన్లనుస్మరిస్తూ నినాదాలు చేశారు. అనంతరం వారికి ఘన నివాళులు అర్పించి ఆ మహనీయులకు ఆత్మశాంతి కలగాలని రెండునిమిషాల మౌనం పాటించారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలను స్మరిస్తూ దేశం కోసం పోరాడే జవాన్లను కీర్తించారు. జై జవాన్ జై కిసాన్ నినాదంతో అమరవీరులను స్మరించారు. ఈ కార్యక్రమంలో అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోరనేల్, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ అనుబంధ బీసీ సంఘం నాయకుడు సింగరబోయిన కట్టయ్య, మాజీ ఉపసర్పంచ్ కొత్తగట్టు ప్రభాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది పులి చక్రపాణి, రఘువరన్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాలలో మంగళవారం పుల్వామా దాడికి వ్యతిరేకంగా ఎన్‌సీసీ క్యాడెట్లు ర్యాలీ తీసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ డాక్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14న జమ్మూకాశ్మీర్ లో పుల్వామా దాడితో దేశం ఒక్కసారి ఉలిక్కి పడిందని ఒకే సారి 40 మంది జవాన్లు దేశానికి దూరమై భరతమాత ఒడిలో శాశ్వ త నిద్రకు చేరుకున్నారన్నారు. శ్రీనగర్ జాతీయ రహదారిలో పేలుడు పదార్థాలు నింపిన వాహనంతో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సిబ్బంది కాన్వాయ్ మీద ఆత్మాహుతి దాడిచేసి నేటికీ నాలుగేళ్ల పూర్తయిందని 2019 ఫిబ్రవరి 14 భారత దేశ చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని తెలిపినాడు.

ఈ సందర్భంగా ప్రాణాలను అర్పించిన అమర వీరులకు పింగిలి కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ డాక్టర్ చంద్రమౌళి, ఎన్‌సీసీ క్యాడేట్లు, అధ్యాపకులు రెండునిమిషాలు మౌనంపాటించి నివాళులు అర్పించారు. మొదట ఎన్సీసీ క్యాడెట్లు ర్యాలీ తీసి, పుల్వామా దాడిలో 40 మంది జవాన్ల త్యాగాన్ని మరచిపోమంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఎన్‌సీసీ కేర్ టేకర్ డాక్టర్ కల్పన, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, డాక్టర్ అనంతలక్ష్మి, డాక్టర్‌కపిలభారతి, లైబ్రేరియన్ జగదీష్, డాక్టర్ శ్రీనివాస్ భాస్కర్ వినయ్ కుమార్ ఎన్సిసి అండర్ ఆఫీసర్ అవంతి, శ్రీవిద్య, ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

అత్యంత పవిత్రాలయం శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి దేవాలయం

గత సంవత్సర కాలంగా పెరిగిన ఆదాయం - పలు అభివృద్ధి పనుల ప్రారంభం





నవతెలంగాణ-వేలేరు

హన్మకొండ జిల్లాలోని వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామ పరిధిలోని శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి దేవాలయం, గట్టు మల్లన్న గుడిగా ఈ ప్రాంత ప్రజలు పిలవడం పరిపాటి, ఈ ప్రాంత ప్రజల ఇలవేల్పు గట్టుమల్లన్న, గుట్టపై వెలసిన గుండంలోని నీరు చాలా పవిత్రం, పంటలకు తెగుళ్లు సోకినా వాటి నివారణకు, ఏ ఇంటిలోనైనా అశుభం జరిగినా ఆ ఇంటిని శుభ్రం చేయడానికి , చర్మవ్యాధులకు గురైన వ్యక్తులకు వ్యాధులు తగ్గడానికీ గుండంలోని నీరు చల్లితే మంచి జరుగుతుందని ప్రజల విశ్వాసం. ఆలయంలో నిత్య పూజలు జరుగుతాయి, స్వామీ వారికి ఆది, బుధవారాలు ప్రీతికరమైన రోజులు కనుక ఆరోజులలో ప్రజలు ఎక్కువగా దర్శించుకుంటారని ఆలయ ఒగ్గుపూజారులు, అర్చకులు తెలుపుతున్నారు. ఆలయ ఆదాయం, అభివద్ధి పై ఆలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావును వివరణ కోరగా ఆయన వివరాలు తెలుపుతూ తాను 2022 జనవరి 22నకార్యనిర్వాహణాధికారిగా బాద్యతలు చేపట్టానని సంవత్సర కాలంగా నాలుగుసార్లు హుండి లెక్కించగా హుండి ద్వారా వచ్చిన ఆదాయం రూ.6,07,625లు అని గత సంవత్సరం రూ.3,09,409లు అని ఈ ఆదాయం గత సంవత్సరానికి ఇప్పటికి రెండింతలైందన్నారు. అలాగే మొత్తం ఆదాయం 2022 జనవరి 22 నుండి ఇప్పటి వరకు రూ.28 లక్షల ఆదాయం, గత సంవత్సరం రూ.12 లక్షలకు మించలేదన్నారు. 2022 ఏప్రిల్ 1 నుండి 2023 ఫిబ్రవరి 13వరకు రోజువారి ఆదాయం రూ.10,28,539లు వచ్చిందని తెలిపారు.

ఆదాయం పెరగడానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో సదుపాయాల కల్పన, తను కార్యనిర్వాహణాధికారి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆలయ చైర్మన్ పెరబోయిన రవియాదవ్, డైరెక్టర్లు స్థానిక, సమీప గ్రామ మండల ప్రజాప్రతినిధుల కషి, సహకారం వల్ల ఆలయ అభివద్ధి జరుగుతుందని తద్వారా ఆలయ ఆదాయం పెరుగుతుండడం వల్ల సంతోషం వ్యక్తం చేసారు. మరీ ముఖ్యగా ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆలయానికి రావడానికి ఇబ్బంది పడుతున్న భక్తుల సౌకర్యార్థం నారాయణగిరి నుండి మల్లికుదుర్ల వరకు అలాగే గుడి సమీపం నుండి వేలేరు, పీచర వెళ్ళే బిటి రోడ్డును కలుపుతూ బిటి రోడ్డు వేయడం భక్తులు ఎక్కువగా ఆలయాన్ని దర్శించుకుంటున్నారని తెలిపారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సహకారంతో రూ.1కోటి రూపాయలతో జి ప్లస్ టు దేవాలయ పునర్నిర్మాణానికి టెండర్లు పూర్తయి పనులు ప్రారంబించడం జరిగిందన్నారు. నీటివసతి, మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందన్నారు. బ్రహ్మోత్సవాలకు పారిశుధ్యం, ఆరోగ్య సిబ్బంది సహకారం విద్యుత్ అలంకరణ ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో శిధిలావస్థలో ఉన్న ఆర్చ్ గేటు పునర్నిర్మాణం జరిగిందన్నారు. గుడిముందు ఆర్చ్‌గేటు ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయన్నారు. గుట్టపై ఉన్న గుండంచుట్టు రెయిలింగ్ ఏర్పాటు, గుట్టపైకి 12 హైమాస్ లైట్ల ఏర్పాటుకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు.

'ప్రజాప్రతినిధులు, చైర్మన్, డైరెకర్ల కషి సహకారం వల్లే ఆదాయం : అద్దంకి నాగేశ్వర్ రావు, ఈవో



స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక దష్టితో సదుపాయాలు, ఆలయ పవిత్రత, ఆలయ చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధుల, డైరెక్టర్ల, చొరవ సిబ్బంది సహకారం వల్ల ఆలయాన్ని భక్తులు దర్శించడం పెరిగి ఆదాయం పెరుగుతుందన్నారు.

'పురాతన, పవిత్రాలయం శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి దేవాలయం' : ఆలయ అర్చకులు వినయ్ శర్మ



శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి దేవాలయం పురాతణమైనదని, పవిత్రాలయం అని ఆలయ అర్చకులు వినయ్ శర్మ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గుండం వద్ద ఎప్పుడు తేనెతుట్టె ఉంటుందని. అపవిత్రంగా వ్యక్తులు గుండం వద్దకు వస్తే తేనెటీగలు కుట్టి వారిని అక్కడినుండి తరుమడం పలుమార్లు జరిగిందని, అందుకోసం పవిత్రంగా గుండం వద్దకు భక్తులు వస్తుంటారని తెలిపారు. పవిత్రతకు తేనెతుట్టె కాపలా ఉండటం విశేషమన్నారు. ఇటీవల ఈదురుగాలులకు గంగరేవు చెట్టు వేర్లతో ఊడి విరిగి పోయిందని, మళ్లీ చిగురించడం ఆలయపవిత్రతకు మచ్చుకు మాత్రమేనన్నారు. ఇగురు రావటంతో గంగరేవు చెట్టు చుట్టు ఈఓ గద్దె నిర్మించారన్నారు. స్వామి మండపానికి ఎదురుగా గంగరేవు చెట్టు క్రింద పట్నం వేసినచో స్వామి వారికి ప్రీతి అన్నారు ఆలయాన్ని భక్తులుఅధికమొత్తంలో దర్శించుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.

హెచ్ఎం పదోన్నతుల సీనియారిటీలో ఫీడర్ క్యాడర్‌ను పరిగణనలోకి తీసుకోవాలి

టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం



నవతెలంగాణ-సుబేదారి

హెచ్‌ఎంల పదోన్నతుల సీనియారిటీలో ఫీడర్ క్యాడర్ ను పరిగణన లోకి తీసుకోవాలని టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం డిమాండ్ చేశారు. మంగళవారం టీయూటిఎఫ్ బాధ్యులు మాట్లాడుతూ హెడ్‌మాస్టర్ గ్రేడ్-2 సంబంధించి పదోన్నతులలో సీనియార్టీ లిస్టులు తయారు చేసే సందర్భంలో స్కూల్ అసిస్టెంట్ల కేటగిరి అనగా ఎస్‌జిటిలో సర్వీస్‌లో చేరిన తేదీని పరగణనలోకి తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పదోన్నతుల ప్రక్రియను ఆన్లైన్లో కాకుండా ఆఫ్‌లైన్ నిర్వహించాలని, ఉపాధ్యాయులు పదోన్నతి పోస్టులో చేరకపోతే ఆ పోస్టు ఖాళీగా ఉండే అవకాశం ఉంది కావున పదోన్నతుల ప్రక్రియ ను మాన్యువల్‌గా నిర్వహించాలని కోరుతున్నామన్నారు. సంబంధించిన వినతి పత్రాన్ని వరంగల్ ఆర్‌జేడి కార్యాలయంలో ఏడి రంగయ్య నాయుడుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఈదునూరి మధుసూదన్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దామెర బిక్షపతి, కందగట్ల సురేశ్, వరంగల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వర్దెల్లి సతీష్, కాసుల శైలేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కెమికల్ ఇంజనీరింగ్‌తో ఉజ్వల భవిష్యత్

డాక్టర్ రంజిత్ కుమార్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



వడ్డేపల్లిలో పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో మంగళ వారం కెమిస్ట్రీ విభాగం వారు అతిథి ఉపన్యాసం నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డాక్టర్ చంద్రమౌళి తెలియజేసినాడు. కళాశాలలోని కెమిస్ట్రీ విభాగం వారు ప్రతి నెల ఒక అతిథి ఉపన్యాసం ఏర్పాటు చేయడంలో భాగంగా మంగళవారం రోజున 'నానో మెడిసిన్ అండ్ నానో డ్రగ్ డెలివరీ సిస్టం' అనే అంశంపై హు వాక్యో(చైనా) విశ్వవిద్యాలయానికి చెందిన డిపార్ట్మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే డాక్టర్ రంజిత్ కుమార్ కనకాల నుండి ఒక మంచి ఉపన్యాసం ఇప్పించడం జరిగిందన్నారు. దీని వలన విద్యార్థులకు ఆర్గానిక్ బేస్డ్ మెటీరియల్స్, టిషియ్య ఇంజనీరింగ్ లో మరియు ఇన్ ఆర్గానిక్ మెటీరియల్స్‌లో, నానోడ్రగ్ డెలివరీసిస్టంలో ఏవిధంగా ఉపయోగపడతాయో తెలియజేశారు .డాక్టర్ రంజిత్ మాట్లాడుతూ నేను చైనాలో ఉన్నప్పటికీ విద్యార్థులకు కావాల్సిన ఉన్నత విద్య అవకాశాలను తెలియజేస్తూ ఎప్పటికప్పుడు ఆన్లైన్‌ద్వారా అందుబాటులో ఉంటానని తెలిపినాడు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డాక్టర్ బి.చంద్రమౌళి అధ్యక్షత జరిగిన ఈ ఉపన్యాస పరంపర కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రసాయనికశాస్త్రం చదివే విద్యార్థులకు సూక్ష్మాతి , సూక్ష్మంగా పరిశోధనలు చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఫలితంగా త్వరితగతిన ఉద్యోగాల్లో స్థిరపడచ్చని చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ రంజిత్ కుమార్‌ను కెమిస్ట్రీ డిపార్ట్మెంట్, ప్రిన్సిపల్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుహాసిని, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి. రామకృష్ణారెడ్డి, రసాయనిక శాస్త్ర విభాగాధిపతి రాజశ్రీ, అధ్యాపకులు హెచ్. పల్లవి, డాక్టర్ ఎన్.శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వసతులు కల్పంచాలని గండ్ర దంపతులకు వినతి

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని మైలారం గ్రామంలోని కరీంసాబ్ దర్గాకు వెళ్లడానికి సిసిరోడ్డు, విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలని దర్గా ప్రెసిడెంట్ ఎండి.అక్బర్ పాషా మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతిలకు మెమోరాండం సమర్పించారు. దీనిపై గండ్ర దంపతులు సానుకూలంగా స్పందించి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఎండి.రఫీ పాల్గొన్నారు.

ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో ముగ్గురు విద్యార్థుల అదృశ్యం

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ముగ్గురువిద్యార్థులు అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫోనక స్వరూప, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు హాస్టల్ వసతి కల్పిస్తూ విద్య బోధన చేస్తారు. ఈ వసతిగృహంలో 189 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నారు. ప్రతిరోజులాగే మంగళవారం ఉదయం 8 గంటలకు టిఫిన్ చేసే సమయంలో 8వ తరగతి చదువుతున్న ఇద్దరు బాలికలు, 9వ తరగతి చదువుతున్న మరో బాలిక ముగ్గురు విద్యార్థినీలు డైనింగ్ హాలులో కనిపించలేదు. హాస్టల్ మొత్తం వెతికి చూసిన ఆచూకీ తెలియరాలేదు. దీంతో పై ముగ్గురు అమ్మాయిల రూమ్‌లో ఆరాతీయగా మంగళవారం ఉదయం సుమారుగా 5 గంటల ప్రాంతంలో వెళ్లిపోయారని తోటి విద్యార్థులు తెలిపినట్లు హాస్టల్ వార్డెన్ స్వరూప తెలిపారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోనాక స్వరూప ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు వర్ధన్నపేట ఎస్సై రామారావు పేర్కొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ : నలుగురికి గాయాలు

నవతెలంగాణ-పరకాల



పరకాల-సీతారాంపూర్ ప్రధాన రహదారిలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా రెండు ద్విచవాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో నలుగురుకిపైగా తీవ్రగాయాల య్యాయి. ఇందులో ముగ్గురు హసన్‌పర్తిలో సెంట్రింగ్ పనిచేసి వస్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది. ఘటన స్థలానికి చేరుకున్న పరకాల సిఐ కిషన్ అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని గుండెపై ప్రెస్ చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్‌కి పోలీస్ వాహనం లో తరలించారు. గాయపడిన వారిలో చుక్క రాజు అనే వ్యక్తి పరకాల హరిజనవాడకు చెందినవాడు. ఒక కూతురు, బాబు కూడా ఉన్నారు. అతనికి బలంగా గాయం కావడంతో మతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇందులో చింతల సురేష్ పరిస్థితి విషమంగా ఉంది. పోతిరెడ్డి బాబు, జంగా వంశీ, తీవ్ర గాయాలుయ్యాయి. పరకాల సీఐ కిషన్ రోడ్డు ప్రమాదం జరిగిన వెంటేనే స్పందించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. అలాగే అతి వేగంగా వాహనాలు నడపకూడదంటు, ఖచ్చితంగా హెల్మెట్ ధరించాల సిఐ కిషన్ సూచించారు.





అనునిత్యం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలంగాణ దినపత్రిక













దేవరుప్పుల, లింగాలఘన్‌పూర్ మండలాల్లో...

జీపీ సిబ్బంది పాదయాత్ర

దృశ్యమాలిక

















నవతెలంగాణ



7 జయశంకర్-భూపాలపల్లి, ములుగు

బుధవారం 15 ఫిబ్రవరి 2023



విద్యుత్ డీఈకి సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ-మహాదేవపూర్

డివిజన్ ఆఫీసు కార్యాలయంలో తలపెట్టిన సమ్మె, ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్(హెచ్-82), ఎన్పీడీసీఎల్ కంపనీ కార్యనిర్వహణా అధ్యక్షుు నాగుల తిరుపతిరెడ్డి కోరారు. మంగళవారం విద్యుత్ డీఈకి డిమాండ్ నోటీస్ అందజేసి ఆయన మాట్లాడారు. 2022 సంవ త్సరానికి సంబంధించిన పీఆర్సీ ఇవ్వాలని, 1946 స్టాండింగ్ ఆర్డర్ రద్దు చేసి ఏపీఎస్ఈబి రూల్ ఇవ్వా లని, 29 డిమాండ్స్ సాధన కోసం డివిజన్ ఆఫీసు కార్యాలయంలో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.



విద్యుత్తు సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తాం

- విద్యుత్‌శాఖ ఎస్సీ, డీఈల వెల్లడి

నవతెలంగాణ- ములుగు

కొడిశలకుంట గ్రామ రైతులకు కరెంటుతో పంట నష్టపోకుండా త్వరితగదన సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని విద్యుత్‌శాఖ ఎస్సీ మన్సూర్, డీఈ నాగేశ్వరావు తెలిపారు. కొడిశలకుంట గ్రామ రైతు లందరూ పంట నష్టపోకుండా సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థలమును సేకరణ చేసినట్లు విద్యుత్ శాఖ ఎస్సీ, డీఇ లను తెలిపి వినతిపత్రం అందించారు. ఆ స్థలం చూసిన అధికారులు సరైనదని చెప్పారు. సబ్టేషన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ఇవ్వాలని కొడిశలకుంట రైతులు కోరారు.



రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతోంది : బీజేపీ

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ చాడ రఘునాథరెడ్డి అన్నారు. మంగళవారం ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి మండలంలోని జంగేడు గ్రామంలో జరిగింది. బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశానికి పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా జనరల్ సెక్రెటరీ ఎరుకల గణపతితో కలిసి రఘునాథరెడ్డి హాజరై మాట్లాడారు. ఒంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పేర్లు మార్చి దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పథకాలతోనే అభివద్ధి తెలంగాణ సాధిస్తుందన్నారు. కల్వకుంట్ల కుటుంబాన్ని బీఆర్ఎస్‌ను రానున్న రోజుల్లో బొంద పెట్టడం ఖాయ మని హెచ్చరించారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యం ఉచితంగా ప్రజలకు అంది స్తామని అన్నారు. ఎరుకల గణపతి మాట్లాడుతూ సింగరేణి నిధులు భూపాలపల్లి ప్రాంతం అభివద్ధి కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు వేశాల సత్యవతి, జంగేడు శక్తి కేంద్రంజంగేడు శక్తి కేంద్ర ఇంచార్జి దొంగల కుమార్, శక్తి కేంద్రం ఇంచార్జి జోగుల కుమార్, సురేష్, కడారి మలాతి ,అజ్మీర సునీత, రాజు , కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండానే....

మొరం, ఇసుక తరలింపు ?

- రాత్రి అయితే చాలు దందా..
- పట్టించుకోని అధికారులు !

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలం తాడిచెర్లలో ఆర్ అండ్ ఆర్ సైట్ డెవలప్ మెంట్ కోసం ఓ కాంట్రాక్టర్ ప్రభుత్వ నిబంధనలను అతిక్ర మించారు. ఎలాంటి అనుమ తులు లేకుండా రాత్రి అయితే చాలు దర్జాగా ఎర్ర మొరం, ఇసుక తరలించి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతు న్నారు. తాడిచెర్ల ఓసీపీ బ్లాక్-1 ప్రాజెక్టు ముంపునకు గురైన కాపురం భూ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కోసం టీఎస్ జెన్కో అధికారులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ముందు స్థలా న్ని కేటాయించారు. నిర్వాసితుల ఇండ్ల నిర్మాణం కోసం ఆర్ అండ్ ఆర్ సైట్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సదుపా యం, తాగునీరు ఇతర సౌకర్యాలతో మోడల్ కాలనీగా తీర్చిదిద్దడానికి జిల్లా యంత్రాంగం టెండర్ ద్వారా కాంట్రా క్టర్లకు పనులు అప్పగించింది. అయితే కాంట్రాక్టర్ రెవెన్యూ, మైనింగ్ అధి కారుల నుంచి అనుమతి పొంది ఇసుక, ఎర్ర మొరం తరలించాలి. కానీ నిబం ధనలను అతిక్రమించి ఎలాంటి అను మతులు లేకుండా యథేచ్ఛగా రాత్రికి రాత్రే మానేరు నది నుంచి ఇసుక, 915 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమి నుంచి ఎర్ర మొరం తరలిస్తూ ప్రభుత్వ ఆదా యానికి భారీ గండి కొట్టారు. ఆర్ అండ్ ఆర్ సైట్లో తిరుపతి కన్స్టక్షన్ పేరు మీద రూ.1.50 కోట్లతో సీసీ రోడ్డు, రూ.90 లక్షలతో సీసీ డ్రైనేజీ, రూ.75 లక్షలతో అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులకు టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ ప్రభుత్వ నిబంధన లను తుంగలో తొక్కుతున్నాడు. అక్రమంగా ఇసుక, ఎర్రమొరం తరలిస్తూ కాంక్రీట్ కట్టడాలు, రహదారుల పనులు కొనసా గిస్తున్నాడు. జిల్లా కలెక్టర్ చెప్పారని ప్రభుత్వ పనుల పేరుతో సదరు కాంట్రా క్టర్ ప్రభుత్వ భూమిలో ఎర్ర మొరం తరలింపు చేపడుతున్నాడు. రాత్రి అయితే చాలు జేసీబీలతో అక్రమంగా తవ్వకాలు చేపట్టి యథేచ్ఛగా ఎర్ర మొరం తరలిస్తున్నా సంబంధి త శాఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం గమ నార్హం. స్థానిక ప్రజలు ఇంటి అవస రాలకు మొరం, ఇసుక ట్రాక్టర్లతో తరలిస్తే జరి మానాలు విధించే అటవీ, రెవెన్యూ అధికారులు అక్రమంగా రాత్రి వేళ ఇసుక, మొరం తరలించే కాం ట్రాక్టర్పై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేం వాడకంపై టని పలువురు విమర్శిస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా టిప్పర్ లో ఎర్ర మొరం తరలి స్తూ డ్రైవర్ అజాగ్రత్తతో ఢీ కొట్టడంతో ఓ నిండు ప్రాణం బలైన విషయం అందరి కీ తెలిసిందే. ఎర్రమట్టి మొరం, ఇసుక తరలింపు అనుమతులపై జిల్లా కలెక్టర్ ఆరా తీసినట్లు సమాచారం. ఎలాంటి అనుమతులు లేకుండా తర లించే ప్రసక్తే లేదని చూచించినట్లు తెలి సింది. కాంట్రాక్ట్ పనులు దక్కించుకున్న గుత్తేదారులకు రాజకీయ, జిల్లాస్థాయి అధికారులు పలుకుబడి ఉండడంతో స్థానిక అధికారులు సాహసించని పరిస్థితి నెలకొంది.



అక్రమంగా తరలించిన ఎర్రమట్టి మొరం కుప్పలు

అనుమతులు లేవు : తహశీల్దార్

ఎర్రమట్టి మొరం, ఇసుక తర లింపునకు ఎలాంటి అనుమతులు ఇవ్వ లేదు. ప్రభుత్వ పనులకు తవ్వకాలు చేప డితే పనుల రికార్డు ప్రకారం మట్టి సెస్ మినహాయించి చెల్లింపులు ఉంటాయి. రాత్రి వేళ ఎవరైనా సరే అక్రమంగా ఎర్ర మట్టి మొరం, ఇసుక తరలిస్తే చట్టప రమైన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు చేపడితే అను మతులు పక్కాగా ఉండాలి. లేకుంటే వాహనాలు సీజ్ చేసి జరిమానా విధిస్తాం.

ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాటం చేద్దాం

ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి(జేపీసీ) ఎన్నిక



నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. టీఎస్ సీపీఎస్ఈయు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీటీయూ జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్, ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ళ మధు సూదన్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుల్ల గట్టు సంజీవ, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు మడుగురి నాగేశ్వరరావు, ఆదివాసీ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, నాలుగవ తరగతి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కిర్మాణి తదితర ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు హాజరై ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యల పై ఉద్యోగులు అంతా ఐక్య కార్యాచరణ సమితి (జేపీసీ) గా ఏర్ప డాలని నిర్ణయించారు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన సీపీఎస్ రద్దు, పీఆర్సీ కమిటీ ఏర్పాటు, మధ్యంతర భృతి, పెండింగ్ డీఏల విడుదల తదితర అంశాల పై విస్తృత చర్చ జరిపారు. అనంతరం 15న ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్‌లో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఐక్య కార్యాచరణ సమితి (జేపీసీ)గా ఏర్పాటు కాబోతున్నాయని టిటియు జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్,ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ళ మధు సూదన్, టిఎస్ సిపిఎస్ఈయు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్ , తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టిఈఏ) జిల్లా అధ్యక్షులు గుల్ల గట్టు సంజీవ, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు మడుగురి నాగేశ్వరరావు, ఆదివాసీ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, నాలుగవ తరగతి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కిర్మాణి తెలిపారు. ములుగు జిల్లాలోని ప్రతి ఒక్క ఉద్యోగ ఉపాధ్యాయ నాయకులు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు హాజరవ్వాలని కోరారు.

ప్రజాసంక్షేమం, అభివృద్ధిలో పోటీకి సిద్ధం : కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-కాటారం

ప్రజాసంక్షేమం, అభివృద్ధిలో పోటీకి తాము సిద్ధమని కాంగ్రెస్ పార్టీ సవాల్ విసిరింది. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. విద్యా సంవత్సరం ముగి యడానికి కేవలం రెండు నెలలు ఉండగా విద్యార్థులకు ఉచిత భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచా రం చేసుకుంటున్న పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టుకు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో తేట తెల్లం చేయా లని సవాల్ చేశారు. మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధు అవాస్త వాలతో కాలం వెలుబుచ్చుతున్నారని, ప్రజలకు ఉపయో గపడే పనులు చేస్తే ప్రజలు ఆదరిస్తారనే విషయాన్ని విస్మరించి విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధికి అడ్రస్ గా మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రజల కోసం పనిచేస్తున్నారని, అందుకే ప్రజలు పట్టం కడుతున్నారన్నారు. ఎలక్షన్లు సమీపిస్తున్న సమయంలో కపట ప్రేమ ఒలకబోస్తూ, ట్రస్ట్ పేరిట కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని, ఇంత కాలం ఈ సేవలు ఎక్కడికి పోయాయని వారు ప్రశ్నిం చారు. జడ్పీ చైర్మన్ సహాయ మంత్రి హోదాలో ఉన్నా అని చెప్పుకొనే పుట్ట మధు మంథని నియోజకవర్గంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ బ్యాక్ వాటర్ వల్ల నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం తరపున ఎందుకు నష్టపరిహారం ఇప్పించడం లేదని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, పీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డు మల్లయ్య, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎంపీటీసీ జాడి మహేశ్వరి, సర్పంచులు అజ్మీరా రఘురాం నాయక్, తెప్పల దేవేందర్ రెడ్డి, అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి, నాయకులు పాల్గొన్నారు.



కేసీఆర్‌ది కుటుంబ పాలన

- బీఆర్ఎస్‌కు ఓటమి తప్పదు : బీజేపీ

నవతెలంగాణ- ములుగు

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కుటుంబ పాలనకు ఈసారి ఎన్నికల్లో ఓటమి తప్పదని బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర్ కృష్ణవేణి తెలిపారు.బీజేపీ ములుగు మండల ఇమ్మడి రాకేష్ యాదవ్ అధ్యక్షతన ప్రజా గోస-బిజెపి భరోసా శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్ మాన్సింగ్ తండా, రామచంద్రపూర్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ చింతలపూడి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్ మాట్లాడారు. కేసిఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లని ,24 గంటల ఉచిత కరెంట్, రైతులకు లక్షరూపాయల రుణమాఫీ, రోడ్లు, ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాలు ఇస్తా అని చెప్పి నెరవేర్చ లేదని అన్నారు. అలాగే ఓవైపు సంక్షేమం పేరుతో ఇంటి పన్నులు, కరెంట్ బిల్లులు, బస్సు చార్జీలు పెంచారాని అన్నారు. రాష్ట్రంలో మద్యం అమ్మకాలతో, పెట్రోల్ టాక్సతోనే ప్రజలపై భారం మోపి పాలన కొనసాగి స్తున్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కి అవకాశం ఇస్తే, దేశాన్ని అప్పుల పాలు చేసిందన్నారు. ఇప్పుడు రాష్ట్రం లో బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారం లోకి వస్తే మోడీ ఇస్తున్న పథకాలతో పాటు అనేక అభివృద్ధి పథకాలు వస్తాయని అన్నారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, ఓబిసి మోర్చా అధ్యక్షులు రాయకంటి పరమేశ్వర్, గుమ్మాడెల్లి, శక్తి కేద్రం ఇంచార్జ్ బాలాజి సంతోష్, మోహన్, నవీన్, రాకేష్ పాల్గొన్నారు.